వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 25 జూలై 2023

## ఓటరు నమోదు పరిశీలన నిష్పక్షపాతంగా చేయండి



ఓబులవారిపల్లె, జులై 24, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలంలోని ఓబులవారిపల్లె పంచాయతీలో ఉన్న ముదినేపల్లి గ్రామంలో సోమవారం రాజంపేట ఆర్డీవో కె.భాస్కర్ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఓటరు లిస్టును పరిశీలించి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా ఓటరు తనిఖీ పరిశీలన కార్యక్రమంలో నిష్పక్షపాతంగా వ్యవహరించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పులారెడ్డి, ఆర్ఐ రామ్మోహన్, వీఆర్వో హరిప్రసాద్, బీఎల్ఓ ప్రసాద్‌లు తదితరులు పాల్గొన్నారు.

## రోగులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లెక్రైం, జులై 24 ప్రభాతవార్త:



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రికి వచ్చే రోగుల పట్ల డాక్టర్లు, సిబ్బంది నిర్లక్ష్యం వహిసిప్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే నవాజ్‌బాషా హెచ్చరించారు. సోమవారం ప్రభుత్వాసుపత్రికి వచ్చిన ఎమ్మెల్యే ఓపి రోగులకు అందున్న సేవలు, విధి నిర్వహణలో ఉండాల్సిన డాక్టర్లపై నిఘా ఉంచారు. అవుట్ ఫేషెంట్ విభాగంలో ఒకటవ గదిలో సేవలు అందించాల్సిన డాక్టర్ భరత్ అపరేషన్ థియోటర్‌కు వెళ్ళిపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. కంటి వైద్యటెక్నీషియన్ షాహీనా రోగులకు చికిత్సలు, సలహాలు ఇవ్వకుండా ప్రైవేటు ఆసుపత్రులకు రిఫర్ చేస్తుండడంపై ఆగ్రహించారు. ప్రసవాల కోసం వచ్చే గర్భిణీలును హైరిస్క్ కారణం చెబుతూ ప్రైవేటు ఆసుపత్రులకు పంపడాన్ని తప్పుపట్టారు. అత్యాధునికి పరికరాలు వున్నా చీటికి, మాటికి రోగులను రెఫర్ చేసే పద్ధతి మానుకోవాలని తెలిపారు. వైద్యులు వ్యాపారపరంగా ఆలోచిస్తే ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే నవాజ్‌బాషా హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆర్ఎంఓ ప్రసాద్‌రాజు, డాక్టర్ పాల్‌రవి కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# డైయిరీ సొసైటీలను బలోపేతం చేయాలి

## కలెక్టర్ విజయ్ రామరాజు

కడప, జూలై 24, ప్రభాతవార్త :



జిల్లాలో పాల ఉత్పత్తిని పెంచి.. డెయిరీ సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. జేసీ గణేష్ కుమార్, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా లతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పులివెందుల నియోజకవర్గంలోని మండలాలతో పాటు, పెండ్లిమర్రి, వీరపునాయునిపల్లె మండలాల పరిధిలో ఇప్పటి వరకు నిర్వహణలో ఉన్న, విస్తరణ చేపట్టిన గ్రామాలలో పాల ఉత్పత్తి దారుల నుండి పాల సేకరణ ప్రక్రియను పెంపొందించాలన్నారు. ప్రస్తుతం నిర్వహణలో వెనుకబడి ఉన్న సంఘాలను పక్కా గ్రామాలు, మండలాల డెయిరీ సంఘాలకు సమ్మిళితం చేయాలన్నారు. యూనిట్లలో ఒకసారి మిషనరీ ఏర్పాటు చేశాక పాల సేకరణ ఆగకూడదన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా.. ఎంపిడివోలు, మెంటర్లు, ఆర్.ఐ.సి., ఎపిడిడిసీఎఫ్ వారు పూర్తి బాధ్యతతో కార్యాచరణ చేపట్టాలన్నారు. ఇప్పటికే పాల సేకరణ జరుగుతున్న గ్రామాల్లో రిజిస్టర్ అయిన పాడి రైతులు.. క్రమం తప్పకుండా పాలు పోసేలా చర్యలు చేపట్టాలన్నారు. పాల ఉత్పత్తి తక్కువగా ఉన్న గ్రామాల్లో రైతులను ప్రోత్సహించాలన్నారు. జిల్లా సహకార బ్యాంకుల నుండి, స్వయం సహాయక సంఘాలకు బ్యాంకుల నుండి పశువుల కొనుగోలు, యూనిట్ల ఏర్పాటుకు రుణాలు అందివ్వాలన్నారు. బాల్క్ మిల్క్ యూనిట్ల గ్రౌండింగ్ ప్రక్రియను చేపట్టాలని జిల్లా సహకార అధికారి, పశుసంవర్ధక శాఖ జెడి మరియు డిఆర్డీఏ పిడీలను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, జిల్లా సహకార అధికారి సుభాషిణి, ఎపిడిడిసీఎఫ్ పులివెందుల నియోజకవర్గ ఇంచార్జి ఎల్. వెంకటేశ్వరమ్మ, పశుసంవర్ధక శాఖ జెడి డా. శారదా, ఎంపిడివోలు, మెంటర్లు, ఆర్.ఐ.సి., ఎపిడిడిసీఎఫ్ సిబ్బంది, సిసిసి స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూములపై పెద్దల కన్ను..!

రాయచోటి, జూలై 24 ప్రభాతవార్త :



భూమిలేని నిరుపేదలకు జీవనాధారం కోసం ఇచ్చిన భూములకు ప్రభుత్వం యాజమాన్య హక్కు కల్పించనుంది. దీనిపై ఈ నెల 12వ తేదీ జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయం కొందరికి వరంలా మారింది. ఇప్పటి వరకు అసైన్డ్ భూములు కేవలం సాగుకు మాత్రమే వినియోగించాలన్న నిబంధన ఉండగా రెండు దశాబ్దాల కిందట ప్రభుత్వం పంపిణీ చేసిన ఆ భూముల రూపు రేఖలు మారిపోయాయి. కొన్నిచోట్ల లబ్ధిదారుల కుటుంబీకులు వంశపారంపర్యం హక్కు అనుభవిస్తుండగా మరికొన్నిచోట్ల అనాధికారిక విక్రయాలతో ఎన్నో చేతులు మారాయి. ప్రస్తుతం ఆ భూములు క్రయవిక్రయాలు చేసుకునే హక్కు ప్రభుత్వం కల్పిస్తుండడంతో అధికార పార్టీకి చెందిన కొందరు అసైన్డ్ భూముల పై ఆరా తీయడం మొదలుపెట్టారు. దీనిపై పేదలకు అవగాహన లేకపోవడంతో ఎంతో కొంత ముట్టజెప్పి వాటిని దక్కించుకునే ప్రయత్నాలు తీవ్రతరం చేశారు పేదలకు కేటాయించిన ప్రభుత్వ భూములు పరాదీనం కాకూడదని ఉద్దేశంతో అసైన్డ్ చట్టాన్ని పకడ్బందీగా రూపొందించారు. 1954 తర్వాత అసైన్ చేసిన భూముల క్రయ విక్రయాలు పూర్తిగా నిషేధించారు గ్రామాల వారిగా అసైన్డ్ జాబితా సిద్ధం చేసి నిషేధిత జాబితాలో చేర్చారు. కలెక్టర్ ఉత్తర్వులు లేనిదే అలాంటి భూములను ఎట్టి పరిస్థితుల్లోనూ రిజిస్ట్రేషన్ చేయకూడదు కానీ కొందరు అధికారుల చేతివాటంతో ఇప్పటికే రెవిన్యూ రికార్డుల్లో పేర్ల మార్పుతో పాటు రిజిస్ట్రేషన్లు జరిగిపోయాయి. ప్రస్తుతం పేదలకు ఇచ్చి 20 ఏళ్లు దాటిన అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కు ప్రభుత్వం కల్పించనుంది. దాంతో అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు స్థిరాస్తి వ్యాపారులు రంగంలోకి దిగారు రాయచోటి పట్టణ పరిసరాల్లో సంబేపల్లి, చిన్నమండెం, రామాపురం లక్కిరెడ్డిపల్లె ,వీరబల్లె , సుండుపల్లె, మదనపల్లె, పీలేరు తదితర ప్రాంతాల్లో అసైన్డ్ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో ఆరా తీస్తున్నారు. జిల్లాకు చెందిన వారే కాకుండా ఇతర జిల్లాల వారు వివరాలు సేకరిస్తున్నారు. అసలు పట్టాలు ఎవరి పేరునా ఇచ్చారు. అవి ప్రస్తుతం ఎవరి ఆధీనంలో ఉన్నాయి, ఎవరికైనా విక్రయించారా అనే సమాచారం సేకరిస్తున్నారు. నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో స్వయంగా పరిశీలించి వాటి యజమానులతో మాట్లాడే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం.

### పంపిణీలో 20 శాతం విక్రయం:

ఉన్నతాధికారుల ఆదేశాలతో ఇటీవల ఓ గ్రామంలో పంపిణీ చేసిన అసైన్డ్ పట్టాల పరిస్థితిని రెవెన్యూ అధికారులు పరిశీలించినట్లు తెలిసింది. వాటిలో దాదాపు 20 శాతానికి పైగా క్రయ విక్రయాలు జరిగినట్లు గుర్తించారు. మిగిలిన వాటిలో వారసత్వంగా సాగు చేసుకుంటున్నారు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై చాలా మందికి అవగాహన లేదు. దీంతో ఆ భూములు అనుభవించడానికి తప్ప అమ్మకానికి పనికిరాని ఉన్నత స్థాయిలో తామేదో ప్రయత్నం చేసుకుంటామని మభ్యపెట్టి ప్రస్తుతం స్థానికంగా ఉన్న మార్కెట్ ధరకు తీసుకుంటామని చెప్పి యజమానులను ఒప్పిస్తున్నారు. అందుకు అంగీకరించిన రైతులకు చేతిలో ముందుగా కొంత నగదు పెట్టి ఒప్పందం చేసుకుంటున్నట్లు సమాచారం. ఎకరాకు పది లక్షల నుంచి 15 లక్షలు అడ్వాన్స్ ఇస్తున్నట్లు సమాచారం సాధ్యమైనన్ని భూములు కొనుగోలు చేయాలని తమ అనుచరులకు నాయకులు సూచిస్తుండగా కొందరు కిందిస్థాయి రెవిన్యూ సిబ్బంది సర్వే నెంబర్లు సహా పక్కా సమాచారం అందిస్తూ వారికి సహకరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 20 ఏళ్ల కిందట పంపిణీ చేసిన భూములపై వాటి యజమానుల కు ప్రభుత్వం హక్కు కల్పించనుంది. దీనిపై ఇంకా జీవో రాలేదు ప్రభుత్వం వివరాలడిగింది సమాచారం సేకరిస్తున్న అనధికారికంగా అసైన్డ్ భూములు చేతులు మారిన ప్రభుత్వం లబ్ధిదారుడి హక్కులు కల్పిస్తుంది ఇప్పటికే ఎవరైనా కొనుగోలు చేస్తుంటే వారిపై తగు చర్యలు తీసుకుంటామని రెవెన్యూ కు సంబంధించిన అధికారి ఒకరు తెలిపారు. అన్నమయ్య జిల్లాలో దాదాపు లక్షకు పైగా ఎకరాలు పేదలకు పంపిణీ చేసినట్లు అధికార లెక్కలు చెబుతున్నాయి. అయితే పట్టణాల చుట్టూ ఉన్న అసైన్డ్ భూములు చుక్కల భూములు ఆక్రమించుకునే మరి లేఅవుట్లు వేసి విక్రయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో అధికార పార్టీ నాయకులు ప్రభుత్వం మొదట్లో ఎవరి పేరిట వాటిని పంపిణీ చేసిందో వారి పేరిట యాజమాన్య హక్కులు కల్పించేలా చేస్తామని చెబుతున్నారు. ఆ తర్వాత ఆ భూమి ధరలో సగం తమకి ఇవ్వాలన్న షరతులతో ఒప్పందం చేసుకుంటున్నట్లు సమాచారం ఎక్రయించేందుకు అసక్తిగా ఉన్న వారి దగ్గర 2018 కంటే ముందుగా కొనుగోలు చేసినట్లు ఒప్పంద పత్రాలు రాయించుకుంటున్నట్లు తెలిసింది రాయచోటి పట్టణం అన్నమయ్య జిల్లా కేంద్రం కావడంతో అసైన్డ్ భూములు చుక్కల భూములు ఆర్ ఎస్ ఆర్ ఒరిజినల్ భూముల ధరలు భారీగా పెరిగాయి. అయితే రాయచోటి పట్టణం, పరిసర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ ఢమాల్ కావడం జరిగింది ప్రస్తుతం అసైన్డ్ భూముల యాజమాన్యం హక్కు కల్పించనున్నట్లు రాష్ట్ర మంత్రివర్గంలో సమీక్ష జరిగింది దీంతో అసైడ్ భూములకు రెక్కలు వస్తున్నాయి. రాయచోటి, లక్కిరెడ్డిపల్లె ,రాయచోటి రామాపురం, రాయచోటి సుండుపల్లె, రాయచోటి సంబేపల్లె రోడ్లకు ఇరువైపులా ఉన్న అసైన్డ్ భూముల యజమానులకు ఎంతో కొంత చెప్పి ఒప్పంద పత్రం రాయించుకొని ఒరిజినల్ అసైన్డ్ తీసుకుంటున్నారు.

## వినతులు పరిష్కరిస్తాం

### - కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్ చంద్..



కడప కార్పొరేషన్, జులై 24, ప్రభాతవార్త:

కడప నగరంలో రోడ్లు విస్తరణ పనులు పూర్తి చేస్తామని కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ తెలిపారు. కడప నగరవాసుల నుంచి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. కడప నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం యథావిధిగా స్పందన కార్యక్రమం నిర్వహించారు. కడప నగరవాసుల నుంచి వచ్చిన 60 అర్జీలను అధికారులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో రోడ్ల విస్తరణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రమణారెడ్డి, మేనేజర్ హిదయతుల్లా, రెవెన్యూ అధికారులు విజయభాస్కర్‌గౌడ్, కన్నయ్య, ఆర్ఐలు విశ్వనాథ్‌రెడ్డి, షరీఫ్, గపార్ బాషా, కనకరాజు, డీసీపీ సూరజ్‌కుమార్, ఏసీపీ నాగేంద్ర, టీపీవో రామారావు, టీపీఎస్ చంద్రమోహన్, టీపెస్ శిరీష, శివకుమార్, సర్వేయర్ జోసఫ్, ఎస్ఈ రత్నాల రాజు, ఇన్‌ఛార్జి ఈఈ కరీముల్లాఖాన్, నారాయణ, డీఈఈలు రాజేష్, అభిజిత్ హుసేన్, వేణుగోపాల్, ఏఈలు మణిగోపాల్‌రెడ్డి, విశ్వ కిరిటీ, దిల్షాద్, నిరూపమా, స్వరూప, అబ్దుల్ రవూఫ్, అంజనీ కుమార్, మలేరియా ఆఫీసర్ భరత్‌కుమార్, ఏడీ అనిల్‌కుమార్, సూపరింటెండెంట్లు గుర్రప్ప, రవిబాబు, అసిస్టెంట్ సూపరింటెండెంట్ విష్ణువర్ధన్‌రెడ్డి, మెప్మా సిటీ మేనేజర్ హరిప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్పందనలో త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలి

### – జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర్ రావు

రాయచోటి, జులై 24ప్రభాతవార్త:



స్పందన (గీవెన్స్‌డే) కార్య క్రమంలో ప్రజలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చిన వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర్ రావు అధికారులను ఆదేశించారు. సోమ వారం ప్రజల నుంచి వచ్చిన 61 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలకు సానుకూలంగా స్పందించి ప్రతి ఒక్కరికి కేసు విషయాలను కూలంకుశంగా అడిగి తెలుసుకొని సంబంధిత పోలీసుస్టేషన్ అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం తెలిపి స ్పందన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి న్యాయం చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం వహించకూడదని అధికారులను తెలిపారు.

## సమస్యలు పరిష్కరించాలని ప్రజలు వినతి



రాయచోటి, జూలై 24 ప్రభాతవార్త :

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం పై ఫిర్యాదుదారులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలు మార్లు ఫిర్యాదులు ఇచ్చిన అధికారుల నుంచి ఎటువంటి స్పందన లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ఆఫీసర్లు ఏమాత్రం కనికరం చూపడం లేదని కన్నీటి పర్యంతం అవుతున్నారు. మొదట్లో ఈ కార్యక్రమం చురుగ్గా కనిపించినప్పటికీ రాను రాను విమర్శలకు గురవుతుంది. ప్రతి సోమవారం రోజున జరిగే ఈ స్పందన కార్యక్రమంలో పలు మార్లు ఫిర్యాదులు ఇచ్చిన అధికారుల నుంచి ఎటువంటి స్పందన లేదని అర్జీదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా తమ ఫిర్యాదులను స్వీకరించి త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని అర్జీదారులు కోరుతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం చేపట్టిన ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి వస్తున్న బాధితుల పట్ల అధికారులు శ్రద్ధ చూపడం లేదు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం స్పందనకి వస్తున్న బాధితులను కదిలించగా అధికార యంత్రాంగం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం జగన న్నకు చెబుదాం స్పందన కార్యక్రమం పై విమర్శలు తలెత్తుతున్నాయి. అన్న మయ్య జిల్లా కలెక్టరేట్లో నిర్వహించే స్పందన కార్యక్రమానికి వస్తున్న ఫిర్యా దుదారుల్లో దాదాపు 70 శాతం మందికి పైగా భూములు ఇంటి స్థలల ఆక్ర మణ సమస్యలతోనే వస్తున్నారు. దీంతో బాధితులు అధిక శ్రమ ఖర్చుతో సుదూర ప్రాంతాల నుంచి ప్రతి సోమవారం కలెక్టరేట్లో జరిగే స్పందనకు వస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన శేఖర్ కుటుంబానికి 10 లక్షల చెక్కు అందజేత



రాజంపేట అర్బన్, జులై 24 ప్రభాతవార్త

చిన్నఓరంపాడువద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన కె.శేషాద్రిశేఖర్ కుటుంబానికి 10 లక్షల రూపాయల చెక్కును సోమవారం ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిలు అందజేశారు. శేఖర్ భార్య శ్యామలాదేవికి ప్రభుత్వం మంజూరు చేసిన 10 లక్షల చెక్కును వెంకటరాజంపేటలోని ఆమె నివాసానికి వెళ్లి అందజేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.కార్యక్రమంలో స్థానిక వైకాపా నేతలు పృధ్విరెడ్డి, ఎంపిటిసి నాగాశేఖర్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, మందరం గంగిరెడ్డి, బొల్లినేని రామ్మోహన్‌నాయుడు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి తిరుపతి అమర్ ఆహాసుపత్రిలో చికిత్స పొందుతున్న పప్పు వెన్నెల కుటుంబానికి 2 లక్షల ఆర్థికసహాయాన్ని అందించారు.

## విద్యుదాఘాతంతో విద్యార్థి మృతి

మదనపల్లెక్రైం, జులై 24

ప్రభాతవార్త :



మృతి చెందిన విద్యార్థి

విద్యుదాఘతంలో విద్యార్థి మృతి చెందిన సంఘటన సోమవారం మదనపల్లెలో చోటు చేసుకొంది. పట్టణంలోని అమ్మచెరువుమిట్టకు చెందిన ముక్తియార్ కుమారుడు అశ్రఫ్(15) స్థానిక ఓ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. ఈ నేపథ్యంలో ముక్తియార్ సోమవారం మిద్దెపై కరెంటు తీగలకు అడ్డంగా ఉన్న చెట్టుకొమ్మలను కొడవలితో నరకుతుండగా అశ్రప్ అది చూసేందుకు అక్కడికి వెళ్ళాడు. అక్కడక 11కేవి విద్యుత్ తీగలు బాలుడి తలకు తగలడంతో షాక్‌కు గురై కింద పడిపోయాడు. గమనించిన స్థానికులు బాలున్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈమేరకు కేసు నమోదు చేసినట్లు రెండవ పట్టణ పోలీసులు తెలిపారు.

## ఇంటిగ్రేట్ శిక్షణ కార్యక్రమంలో భూపేష్‌రెడ్డి



జమ్మలమడుగు, జులై 24, ప్రభాతవార్త:

జమ్మలమడుగు తెదేపా కార్యాలయంలో మైలవరం మండలం తెదేపా నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్లు, యూనిట్, బూతు ఇన్‌ఛార్జిలతో ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమిష్టి కృషితో పార్టీని మరింత బలోపేతం చేసుకునేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. పోల్ మేనేజ్‌మెంట్ పార్టీ బలోపేతం అంశాలపై మాట్లాడారు. మీ ప్రాంతాల్లో కొత్త ఓట్లను నమోదు చేయించాలన్నారు. అలాగే దొంగ ఓట్లను గుర్తించి తొలగించేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శివనాథరెడ్డి, చదిపిరాళ్ల జయరాంరెడ్డి, కాటిరెడ్డి, మైలవరం మండల క్లస్టర్లు, యూనిట్, బూతు ఇన్‌ఛార్జిలు, మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేడా మల్లిఖార్జున రెడ్డి

ఒంటిమిట్ట, జులై24, ప్రభాతవార్త:

పేద ప్రజల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన ఒంటిమిట్టలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ఎమ్మెల్యే తో పాటు జెడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి ఆమర్‌నాద్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు ఎప్పుడు సంతోషంగా వు ండాలన్నాదే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు.జెడ్‌పి చైర్మన్ ఆమర్‌నాద్‌రెడ్డి మట్లాడుతూ పేద ప్రజల కోసం ముఖ్యమంత్రి ఆనేక సంక్షేమ పథకాలను ప్రవేశం పెట్టారాన్నరు. తరువాత సర్టిఫికేట్‌లను పంఫిణి చేశారు. ఆంతకుముందుగా ఒంటిమిట్టలోని ఉన్నత పాఠశాల ఆవరణంలో నూతనంగానిర్మించిన ప్రాదమిక పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. సుమారు 80 లక్షల రూపాలయాలతో ఈ భవనాలను నిర్మించారు. టిటిడి వారి సహకారంతో నిర్మించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరక్టర్లు, ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, సర్వశిక్షాభియాన్ పిడి ప్రబాకర్‌రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ సురేష్‌కుమార్, ఎంపిడిఓ రెడ్డెయ్య, తహసిల్దార్ మాదవిలత,ఎంఈఓలు వెంకటసుబ్బయ్య,ప్రబాకర్, సర్ప ంచ్ కత్తి సుజాత, మండల ఆదికారులు, ప్రజాప్రతినిదులు,నాయకులు పాల్గోన్నారు.

## పేదల సంక్షేమమే సీఎం లక్ష్యం

### ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



బాలంవారిపల్లె పంచాయతీలో గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పీలేరు, జూలై 24 ప్రభాతవార్తః

రాష్ట్ర ప్రజల సంక్షేమం,పేదల అభివద్దే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి న్నారు. సోమవారం ఎమ్మెల్యే పీలేరు మండలంలోని బాలంవారిపల్లె పంచాయతీ ఒంటేరువాండ్లపల్లె కాలనీ తదితర గ్రామాల్లో జరిగిన గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రాష్ట్రంలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతిగా నిలిచారని కొనియాడారు. దేశంలో ఏరాష్ట్రం చేయని అభివద్దిని మన రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సాధిస్తున్నారన్నారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివద్ధి పనులు గురించి వారికి వివరించారు. స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి, మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, బీడీ నారాయణరెడ్డి, కంభం భాస్కర్‌రెడ్డి, ఎన్‌వి.చలపతి, చిన్న యల్లప్ప, ఇతర నాయకులు కార్యకర్తలతో పాటు మండల స్థాయి నాయకులు కార్యకర్తలతో పాటు మండల స్థాయి అన్ని శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

# 9వరోజు కొనసాగుతున్న ఇంటింటికి నల్లారి కార్యక్రమం

### మహిళల్లో జీవన ప్రమాణాలు పెంచుకోవడం కోసమే మహిళాశక్తి పథకం

### యువత అభివద్ధి కోసమే యువగళం పాదయాత్ర

### తెదేపా సూపర్‌సిక్సు మేనిఫెస్టోతో వైకాపా గుండెల్లోల గుబులు..!

పీలేరు, జూలై 24 ప్రభాతవార్తః



ఇంటింటికి నల్లారి కార్యక్రమంలో మాట్లాడుతున్న జాతీయప్రదాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి

మహిళల్లో జీవన ప్రమాణాలు పెంచడం కోసమే మహిళాశక్తి పేరటి మహిళాసాధికారతకై రిజర్వేషన్లు తెచ్చి మహిళల్లో విప్తవాత్మకమైన మార్పులు తీసుకురావడం కోసం మహిళలకు ఆర్థికంగా మరో మెట్టు ఎక్కించడానికి తెదేపా శ్రీకారం చుట్టిందని తెదేపా జాతీయ కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. పీలేరులో 9వ రోజు ప్రతి ఇంటికి వెళ్లి వచ్చే ఎన్నికల్లో తెదేపా ప్రవేశపెట్టిన ఐదుకోట్లు ఆంధ్రుల భవిష్యత్తు గ్యారంటీ సంక్షేమ పథకాల గురించి వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా మహిళా సాధికారత, అభ్యుదయానికి ఎనలేని కషిచేసిన తెలుగుదేశం పార్టీ అప్పట్లో తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలు ఫలితం నేటికి తెలుగింటి ఆడపడుచులు అనుభవిస్తున్నారన్నారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశం కల్పించడం కోసమే యువనేత నారా లోకేష్ 4వేలు కిలోమీటర్లు, 400 రోజులు పాదయాత్ర చేస్తున్నారని తెదేపా అధికారంలోకి రాగానే యువతకు ఉపాధి, ఐదేళ్లలో 20 లక్షలు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా యువతకు నెలకు మూడువేలు నిరుద్యోగ భతి ఇవ్వాలని యువనేత నారా లోకేష్ యువతను ఉద్దేశించి పాదయాత్రలో హామీ ఇవ్వడం జరిగిందనా తెలిపారు. తెదేపా ప్రవేశ పెట్టిన మేనిఫెస్టో తో వైకాపా గుండెల్లో గుబులు మొదలైందని ఇక భవిష్యత్తు తెదేపాదేనని ప్రజల్లో మార్పుతో రాష్ట్రంలో వైకాపా గల్లంతు అవ్వడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి బాబురెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు మల్లెల రెడ్డిబాషా,మండల అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, రాష్ట్ర బీసీ సాధికారకమిటీ కార్యదర్శి పురం రామ్మూర్తి, యల్లెల రెడ్డెప్పరెడ్డి, మాజా మండలాధ్యక్షులు అమరనాధరెడ్డి, దళవాయి సురేష్‌కుమార్‌రెడ్డి (కంచెనూరి) ప్రధాన కార్యదర్శి పసుపులేటి లక్ష్మీకర, శ్రీనాధరెడ్డి, పోలిశెట్టి సురేంద్ర, గిరీష్, చంద్రశేఖర్, శివశంకర్, జయన్న, కష్ణయ్య, తెలుగుయువత అధ్యక్షులు నల్లారి రియాజ్, లక్ష్మీ ప్రసాద్, ఫైరోజ్, మైనారిటీ నాయకులు చాన్‌బాషా, ఫోకత్, ఖాదర్, పురుషోత్తంరెడ్డి, హనీఫ్, రెడ్డిబాషా, గాజుల రవికుమార్, రైతు సంఘ నాయకులు అమరనాధరెడ్డి, యువత అదికార ప్రనతినిధి బుజ్జి, స్పోర్ట్సు మల్లి, బీసీ అధ్యక్షులు వసంతలరాజా, విజయ్‌కుమార్, మహమ్మద్‌పీర్, మస్తాన్, సీనియర్ నాయకులు జాఫర్, సుబ్బయ్య, ఖాజాపీర్, రెడ్డిముని, బాబు రమేష్, రాజా మహేష్, అబ్దుల్లా, రహంతుల్లా, అప్పస్వామి రమాదేవి, అనూరాధ, లక్ష్మీ, కాంతమ్మ, అమరనాధరెడ్డి , చంద్రయ్య, శివ, సోనిబాషా, మహేష్, మంజు, షరీఫ్, సురేష్, క్రాంతి, నాగరాజు, రవినాయక్, వెంకటరమణనాయక్, శేఖర తదిత రులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ వర్కర్ల సమస్యల పరిష్కారానికై ధర్నా

**– సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ పిలుపు**

కడప వైద్యవిభాగం, జులై 24, ప్రభాతవార్త:



అంగన్‌వాడీ వర్కర్లు ఎదు ర్కొం టున్న సమస్యలు తక్షణమే పరిష్కరిం చాలని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేల వద్ద ఆందోళనలు జరుగుతున్నాయని ఇందులో భాగంగానే కడప జిల్లా కలెక్టరేట్ వద్ద జరుగు 36 గంటల ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం జిల్లా పర్యటన సందర్భంగా అంగన్ వాడీలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, 400జనాభా దాటిన మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా మార్చాలన్నారు. హెల్పర్ల ప్రమోషన్ల వయో పరిమితిని 50ఏళ్లకు పెంచా లన్నారు. అర్హులైన వారికి సూపర్‌వైజర్లుగా ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, అంగన్ వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీదేవి, ఆర్.లక్ష్మీదేవి, జిల్లా ట్రెజరర్ అంజలీదేవి పాల్గొన్నారు.

## కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**ఎపి జెఎసి రాష్ట్ర కన్వీనర్ విశ్వనాథరెడ్డి డిమాండ్**

రాయచోటి జులై 24, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన 2019 మే 30 నాటికి ఉన్న అన్ని అర్హతలు గల కాం ట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసి వైయస్సార్ సిపి ఎన్నికల మేనిఫెస్టో 2019 హామీ ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను అర్హత సర్వీస్ పరిగణనలోకి తీసుకుని వీలైనంత ఎక్కువ మందిని రెగ్యులరైజ్ చేస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఏపీ డియస్సి కాంట్రాక్టు పారా మెడికల్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యర్రపు రెడ్డి విశ్వనాథరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాయచోటిలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ కాంట్రాక్టు పారామెడి కల్ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న అందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులు చాలా మంది 55-58 సంవత్సరాల వయస్సు పూర్తి చేసుకొని రిటైర్మెంట్‌కు దగ్గరగా ఉన్నారని, ఒకటి రెండు సంవత్సరాల్లో రిటైర్మెంటైపోయే వారున్నారని వివరించారు. వైసిపి ప్రభుత్వం నియమించిన కాంట్రాక్టు ఉద్యోగులను మాత్రమే రెగ్యులర్ చేయడం, 2019 నాటికి ముందు ఇతర పార్టీల ప్రభుత్వాలు నియామించిన కాంట్రాక్టు ఉద్యోగుల పట్ల వివక్షతతో అన్ని అర్హతలు ఉన్నప్పటికీ రెగ్యులర్ చేయకపోవడం ఏ మాత్రం సమంజసం కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైయస్సార్‌సిపి ఎన్నికల మేనిఫెస్టో 2019ను భగవద్గీత, ఖురాన్, బైబిల్ లాంటి పవిత్ర గ్రంథాలతో సమానంగా చూడాలని చెప్పిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల మేని ఫెస్టో హామీలతో ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించిన తేదీ నాటికి ఉన్న కాం ట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయడం రాజ్యాంగ, రాజకీయ, సామాజిక బాధ్యతతో పాటు కనీసం నైతిక బాధ్యతను నిర్వర్తిం చాలని డిమాండ్ చేశారు.

## పొలతల శ్రీమల్లేశ్వర స్వామిని దర్శించుకున్న శ్రీకాకుళం నైమిశారణ్య పీఠాధిపతి

పెండ్లిమర్రి, జులై 24, ప్రభాతవార్త:



దక్షిణ కాశీగా పేరొంది రాయలసీమలోని పేరెన్నిక గన్న అతి పెద్ద శైవ క్షేత్రమైన పొలతల శ్రీ మల్లేశ్వరస్వామి వారిని శ్రీకాకుళం జిల్లా నైమిశారణ్య పీఠాధిపతి బాల బ్రహ్మానంద సరస్వతి వారు పొలతల క్షేత్రాన్ని దర్శించుకొని శ్రీ మల్లేశ్వర స్వామి వారిని అనుబంధ ఆలయాలైన శ్రీ అక్క దేవతలు, శ్రీ బండెన్న, శ్రీ పుట్టాంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మల్లేశ్వర స్వామి ఆలయ ఆవరణంలో ప్రత్యేక వేదిక ద్వారా శ్రీ శివలీలలు గురించి భక్తాదులకు ప్రవచనాలు చేశారు. ఈ సందర్భంగా మహాదేవుడైన శ్రీ శివుని పూజించడం ద్వారా సమస్త బాధలు తొలగి సుఖ సంతోషాలు కలుగుతా యని, వివిధ సందర్భాలలో శివుని లీల గురించి ప్రవచనాల ద్వారా భక్తులకు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ అంబటి రాజగోపాల్ రెడ్డి, గంగనపల్లి గ్రామ వైస్ ప్రెసిడెంట్ అంబటి నాగమల్లారెడ్డి, భక్తాదులు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లె ప్రజల ఆరోగ్యం ప్రగతికి మూలం

**డాక్టర్ రమేష్‌రెడ్డి**

పీలేరు, జూలై 24 ప్రభాతవార్త:

పల్లెల్లో ఆరోగ్య సమస్యల్ని వెలికితీసే ఇంటింటి సర్వే కార్యక్రమాలు నిర్వహిస్తేనే ఆరోగ్య సమస్యలకు అడ్డుకట్ట వేయవచ్చునని డాక్టర్ రమేష్‌రెడ్డి సూచనలిచ్చారు. సోమవారం తలపుల ప్రధాన వైద్యాధికారి రమేష్‌రెడ్డి పట్టణంలోని పద్మావతినగర్‌లో నిర్వహిస్తున్న మిషన్ ఇం ద్రధనుస్సు ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పరిశీలించి పలు సూచనలు తెలియజేశారు. డాక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సీజనల్ వ్యాధులు విజంభించే అవకాశాలకు అడ్డుకట్ట వేయడంలో భాగంగా ఇంటింటి సర్వేలో జ్వరం కేసులు కనుగొని తక్షణమే తగిన సూచనలు సలహాలు చికిత్సలు తక్షణం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాచివడ బోసిన నీటి యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి చేతులు శుభ్రత , పరిసరాల పరిశుభ్రతతో ప్రజల అనారోగ్యాలను అరికట్ట వచ్చునన్నారు. ప్రజలకు, సిబ్బందికి ఆదేశించి రికార్డు, రిపోర్టును ఆన్‌లైన్‌విధానంలో తనిఖీచేశారు. ఈ కార్యక్రమంలో కొండయ్య, కుసుమ, విజయకుమారి, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ సరఫరా లక్ష్యం



పీలేరు, జూలై 24 ప్రభాతవార్త:

దినదినాభివద్ధి చెందుతున్న పీలేరు పట్టణంలోని శివారు ప్రాంత ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా అవసరమైన ప్రాంతాల్లో కొత్తగా విద్యుత్ నియంత్రికలు ఏర్పాటుచేస్తున్నామని వైకాపా నియోజకవర్గ నాయకులు మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాథరెడ్డి తనయుడు రాకేష్‌రెడ్డి అన్నారు. సోమవారం పంచాయతీ పరిధిలోని రోజా ప్లాట్సు వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ నియంత్రికను ఆయన పీలేరు సర్పంచి హబీబ్‌బాషా, ఎంపీటీసీ సభ్యులు నరసింహారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లికార్జునరెడ్డి, మాజీ పీలేరు న్యాయస్థానం ఏపీపీ సి.వెంకటరామిరెడ్డి, సహదేవ, పీఏ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## శ్రీస్వామి నారాయణ్ ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణానికి భూమిపూజ

పులివెందుల రూరల్, జూలై 24, ప్రభాతవార్త :



పులివెందులలోని ఏపీకార్ల్ సమీపంలో శ్రీస్వామి నారాయణ్ ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేశారు. ఈ పాఠశాల కేవలం తిరుపతిలో కొనసాగుతుండగా ప్రస్తుతం పులివెందులలో ఏర్పాటు చేయ బోతున్నారు. ఇందుకు సంబంధించిన గురువులు ఇక్కడికి విచ్చేసి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఒంగోలు ట్రిపుల్‌ఐటీకి 402 అడ్మిషన్లు

వేంపల్లె, జూలై 24, ప్రభాతవార్త :



ఆర్జీయూకేటీ పరిధిలోని ఒంగోలు ట్రిపుల్‌ఐటీ క్యాంపస్‌కు సంబంధించి సోమవారం క్యాంపస్‌లో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఒంగోలు ట్రిపుల్‌ఐటీ డైరెక్టరు ప్రొఫెసర్ బి.జయరామిరెడ్డి, ఇడుపుల పాయ ట్రిపుల్‌ఐటీ డైరెక్టరు కె.సంధ్యారాణి చేతుల మీదుగా అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు అడ్మిషన్ పత్రాలు అందించారు. మొదటిరోజు 402మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్‌లు సి.హెచ్.రత్న కుమారి, ఎం.రూపస్ కుమార్, ఓఎస్డీ వైఎస్ గంగిరెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాల కోసం విద్యార్థులు రోడ్డెక్కడం ప్రభుత్వానికి సిగ్గుచేటు : ఎస్ఎఫ్ఐ

పోరుమామిళ్ళ రూరల్, జూలై 24 ప్రభాతవార్త



ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఉచితంగా ఇవ్వాలని విద్యార్థులు రోడ్డెక్కి ఆందోళన చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గు చేటు అని ఎస్.ఎఫ్.ఐ మాజీ జిల్లా కార్యదర్శి మనోహర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాయక్, సగిలి రాజేంద్ర ప్రసాద్ లు పేర్కొన్నారు. సోమవారం ఇంటర్మీడియట్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వమే ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన దీక్షలలో భాగంగా కడప కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కళాశాలలు ప్రారంభం అయి రెండు నెలలు కావస్తున్నా ప్రభుత్వం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలు లేకుండా చదువులు ఎలా కొనసాగించాలని వారు ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇంటర్మీడియట్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మాజీ నాయకులు వెంకట సుబ్బయ్య, ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు గండి సునీల్ కుమార్, వినయ్, వీరపోగు రవి, సుమంత్, సందీప్, కలివెల రాజశేఖర్, రమేష్ ప్రసంగి, అరవింద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సచివాలయం ఉద్యోగులపై దాడి చేసిన వారిని శిక్షించాలి



కడప కార్పొరేషన్, జులై 24, ప్రభాతవార్త:

కడప నగరంలోని 13వ డివిజన్ ప్లానింగ్ కార్యదర్శి రామమోహన్‌పై కొందరు వ్యక్తులు సచివాలయంలోకి వెళ్లి దౌర్జన్యం చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని కడప జిల్లా ఏపీ ఎన్జీవో అధ్యక్షులు, జేఏసీ ఛైర్మన్ బి.శ్రీనివాసులు అన్నారు. సోమవారం కడప కార్పొరేషన్ నుంచి కోటిరెడ్డి సర్కిల్ వరకు ఎన్జీవోలు, సచివాలయాల ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కడప జిల్లా ఏపీ ఎన్జీవో అధ్యక్షులు, జేఏసీ ఛైర్మన్ బి.శ్రీనివాసులుపై దాడి చేయడం దుర్మార్గమన్నారు. చర్యలకుపాల్పడిన వారిని శిక్షించాలని కోరారు. సచివాలయం ఉద్యోగులపై ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా జిల్లా ఎస్పీ, కలెక్టర్‌లను కోరారు. గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థను సీఎం జగన్‌రెడ్డి ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని రకాల సేవలను అందిస్తున్నారన్నారు. అధికారుల ఆదేశాల మేరకు అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలు ఆపారని సచివాలయ ఉద్యోగులపై దాడులు చేయడం సరికాదన్నారు. సచివాలయం ఉద్యోగులకు అండగా నిలిచిన కడప కార్పొరేషన్ కమిషనర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్‌జీవో జిల్లా కార్యదర్శి డి.రవికుమార్, కడప నగర అధ్యక్షులు కె.చిన్నయ్య, కార్యదర్శి శైలేశ్వర్‌రెడ్డి, ఏపీ ఎన్‌జీవో నాయకులు నాగార్జున రావు, పద్మనాభరావు, గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల ఫెడరేషన్ కడప జిల్లా అధ్యక్షులు హీరా మియా, కార్యదర్శి ప్రసాద్, అసోసియేట్ ప్రెసిడెంట్ హరిరామ్, నాయకులు లక్ష్మణ్, హేమంత్‌కుమార్, కవిత పాల్గొన్నారు.

## హుస్సేన్‌కు మా సంఘానికి ఎటువంటి సంబంధం లేదు

కడప కార్పొరేషన్, జులై 24, ప్రభాతవార్త:

ఏపీ బహుజన సంక్షేమ సంఘానికి గౌరవ అధ్యక్షుడినంటూ అసత్యాలు చేసుకుంటున్న హుసేన్ వీడియో చేయడం సరైంది కాదని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అందెల బాల ఓబయ్య పేర్కొన్నారు. సోమవారం ఆ సంఘం జిల్లా కార్యాలయంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడారు. చెట్టు పేరు చెప్పుకొని కాయలు అమ్ముకునేలా మా సంఘాన్ని అడ్డుపెట్టుకొని హుస్సేన్ తన పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. ఆయనకు మా సంఘానికి ఎటువంటి సంబంధం లేదన్నారు. అతనికి ఒత్తాసు పలికిన కొంత మంది వీడియోలలో మాట్లాడించడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా హుస్సేన్ మా సంఘాన్ని అప్రతిష్టపాలు చేసే పద్ధతులకు స్వస్తి పలకాలని కోరారు. లేనిపక్షంలో అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మణిపూర్‌లో శాంతిభద్రతలను నెలకొల్పడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలం

**– ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి**

కడప వైద్యవిభాగం, జులై 24, ప్రభాతవార్త:



మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలపై సకాలంలో స్పం దించడంలో కేంద్ర ప్రభుత్వం, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం ఉందని ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి అన్నారు. మణిపూర్ ఘటనకు నిరసనగా కడప నగరంలోని సెవెన్ రోడ్స్ వద్ద ఏఐటీ యూసీ కడప నగర సమితి ఆధ్వర్యంలో కాగడాలతో నిరసన కార్యక్రమం చేప ట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసు బ్బారెడ్డి, యాంటీఎన్ ఆర్సీ జేఏసీ కన్వీనర్ అహ్మద్ బాబు బాయ్ మాట్లాడుతూ మైతేయి (బ్రాహ్మణ, క్షత్రియ మరియు దళిత కులాలుగా వర్గీకరించబడింది) కులఆన్ని గిరిజన తెగల జాబితాలోకి చేర్చమని మణిపూర్ హైకోర్టు ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించడంతో పొమీ, నాగా, అంగామీ, కుకీ వంటి గిరిజన తెగల సమూహాలు గిరిజన తెగల ఆచార వ్యవహారాలలో సంబంధంలేని ఆర్థికంగా, సామాజికంగా బలమైన మైత్రేయి కులాన్ని గిరిజన తెగల జాబితాలోకి తెస్తే తమకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని ఆందోళనకు గురయ్యారు. దీంతో గిరిజనేతరులైన మైత్రేయి, గిరిజన తెగలు జో, కుకీ, అంగామీ, పొమీ నాగా తదితరుల మధ్య ఘర్షణలు, అత్యాచారాలు జరిగాయి. ఈ ఘర్షణలో లూటీలు, స్త్రీలపై అత్యాచారాలు, అపారమైన ఆస్తి నష్టం జరిగి ప్రజల జీవితాలు అల్లకల్లోమయ్యాయన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి మద్దిలేటి, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మల్లికార్జున, బుగ్గ వంక వంతెనలు సాధన సమితి నాయకుడు హమీద్, మన్సూర్ అలీ, చేతివృ త్తుల ధారుల సంఘం జిల్లా నాయకురాలు భాగ్యలక్ష్మి, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయ కుడు సుబ్బరాయుడు, ఏఐటీయూసీ నగర నాయకులు నారాయణ, నాగిరెడ్డి, బీమరాజు, పుల్లయ్య, శ్రీనివాసులు, వల్లీ మహ్మద్, పాలేటి, రఫీ, అబ్దుల్, నాగరాజు, పాల్గొన్నారు.

## పట్టణంలో డ్రైనేజ్ పనులకు అధిక ప్రాధాన్యత

**ఎమ్మెల్యే నవాజ్‌బాషా**

మదనపల్లె, జులై 24 ప్రభాతవార్త :



పట్టణంలో మురకినీటి కాలువల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. సోమవారం పట్టణంలోని 30వ వార్డు ప్రశాంతనగర్‌లో రూ.51 లక్షలతో మురుగునీటి కాలువల నిర్మాణ పనులకుఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 35వార్డుల్లోనూ ప్రజా అవసరాల మేరకు పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మురుగునీటి కాలువల నిర్మాణం, సిసిరోడ్లు, కల్వర్టుల నిర్మాణానికి మున్సిపల్, జనరల్, 14వఫైనాన్స్ కింద నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఆయా వార్డుల్లో గడప గడపకు వెళ్ళినపుడు ప్రజలు అడిగిన పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి వార్డులోనూ అభివృద్ధి పనులు చేపట్టేందుక కౌన్సిల్‌లో నిధులు మంజూరుకు తీర్మాణించడం జరిగిందన్నారు. వార్డు కౌన్సిలర్ సరిత, మాజీ కౌన్సిలర్ బాలగంగాధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీల, డిఈ శిరీష, కౌన్సిలర్లు మేస్త్రీశీన, కరీముల్లా, మార్కెట్‌యార్డు డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యలపై జనసేన నాయకులు నిరాహారదీక్ష

**మున్సిపల్ కమీషనర్ హామీతో దీక్ష విరమణ**

మదనపల్లె, జులై 24 ప్రభాతవార్త



పట్టణ శివారు ప్రాంతాల్లోని అనపగుట్ట, బికెపల్లి, చంద్రాకాలనీ, మంజునాథకాలనీల్లో నెలకొన్న సమస్యలపైజనసేన నాయకులు, మైఫోర్స్ మహేష్ సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద నిరాహారదీక్ష చేపట్టారు. నిరాహారదీక్ష చేపట్టడానికి ముందే డిఎస్‌పి కేశప్ప శిబిరం వద్దకు వచ్చి అనుమతులు లేవంటూ మైక్‌సెట్, కుర్చీలు తొలగించారు. దీంతో కొద్దిసేపు దీక్ష శిబిరం వద్ద ఆందోళన నెలకొంది. మైఫోర్స్ మహేష్ దీక్ష శిబిరంకు వచ్చి దీక్ష ప్రారంభించారు. విషయం తెలుసుకొన్న మున్సిపల్ కమీషనర్ ప్రమీల దీక్ష శిబిరంకు వచ్చి ఆ ప్రాంతాల్లో నెలకొన్న ప్రజాసమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని నాయకులకు తెలిపారు. అయినా జనసేన నాయకులు మాట్లాడుతూ నెలరోజుల క్రితం ప్రజాసమస్యలపై స్పందనా, ప్రత్యేక్షంగా విన్నవించడం జరిగినా అధికారుల్లో స్పందన లేకపోవడం వల్లే రిలేనిరాహారదీక్ష చేపట్టడం జరిగిందన్నారు. స్పందించిన కమీషనర్ ఆ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి రూ.2.85 కోట్లతో పనులుచేపడుతామంటూ హామీ ఇవ్వడంతో దీక్షను విరమింపచేశారు. వీధిలైట్లు, మురుగునీటి కాలువలు, సిసిరోడ్లు, వీధిదీపాలు, మరమ్మత్తులకు వచ్చే నెల 20వ తేదిలోగా చర్యలు తీసుకోకపోతే 21నుంచి మున్సిపల్ కార్యాలయం వద్దనే ఆమరణనిరాహారదీక్ష చేపడుతామని హెచ్చరించారు.

## వైభవంగా వాలీశ్వరస్వామికి పూజలు

రామసముద్రం, జులై 24 ప్రభాతవార్త :



మండలంలోని ఆర్.నడింపల్లె పంచాయతీ వాళీశ్వరస్వామి కొండపై వెలసిన వాలీశ్వరస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామికి పలు రకాల పుష్పాలతో అలంకరణ నిర్వహించి అర్చకులు లోకనాథం కుమారుడు మణికంట దీక్షితలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు, అర్చనలు వైభవంగా జరిగాయి. ఈ పూజల్లో అధిక సంఖ్యంలో కర్నాటక నుంచి భక్తులు తరలివచ్చి దైవదర్శనం చేసుకొన్నారు.

## హత్యకేసు దర్యాప్తు ముమ్మరం

మదనపల్లెక్రైం, జులై 24 ప్రభాతవార్త :

మదనపల్లె రూరల్ మండలంలోని కొండామర్రిపల్లె పంచాయితీ బోడిమలదిన్నెకు చెందిన రాజశేఖర్‌రెడ్డి ఇటీవల హత్యకు గురైన విషయం పాఠకులకు విధితమే. ఈ హత్యకేసును ఏఎస్‌పి రాజకమాల్ సోమవారం హత్యజరిగిన సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తుపై సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కేసులో కీలక ఆధారాలను పరిశీలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులను విచారించి వివరాలను రికార్డు చేశామన్నారు. అన్నికోణాల్లో దర్యాప్తు చేసి ముద్దాయిలను త్వరలో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి కేశప్ప, రూరల్ సిఐ సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లెలో 26న పుట్‌బాల్ సెలక్షన్స్

మదనపల్లెక్రైం, జులై 24 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లా పుట్‌బాల్ సబ్ జూనియర్ బాలురు, బాలికల సెలక్షన్ ఈనెల 26న మిషన్‌కాంపౌండ్ గ్రౌండులో నిర్వహించనున్నట్లు అన్నమయ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉత్తరాది దిలీల్‌కుమార్, కందూరు మురళీధర్‌లు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 2గంటలకు నిర్వహిస్తామని క్రీడాకారులు 2010 సంవత్సరం తరువాత జన్మించిన వారు అయి ఉండాలని వారు తెలిపారు. వివరాలకు 9502074146నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## స్వర సంగీత సారథులకు ఆత్మీయ స్వరాంజలి

కడప వైద్యవిభాగం, జులై 24, ప్రభాతవార్త:



రాళ్లను సైతం కరిగించగలదని ఎందరో మహానుభావులు సంగీతం గురించి వర్ణించారు. మానసిక రోగాలను సైతం నయం చేయగలదని నిరూపించారు. నాటి నుంచి నేటి వరకు సంగీతం సృష్టిలో అద్భుతమైన అనుభూతినిచ్చే సాధనం. సిటీ కల్చరల్ సెంటర్ హైదరాబాదులో సభ్యుల స్వరాంజలి కార్యక్రమంలో మ్యూజిక్ ట్రాక్స్ సారథులు జోగారావు మరియు ఫనికిశోర్‌ల నిర్వహణలో జరిగింది. చక్రి సంగీత దర్శకత్వంలో ఎన్నో వైవిధ్యమైన పాటలు పాడిన గాయకుడు, సంగీత దర్శకుడు రవి వర్మ, సంగీత దర్శకుడు, గాయకుడు ప్రిన్స్ వంజా ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ప్రపంచాన్ని తన సంగీతంతో మంత్రముగ్దులను చేసి మేస్ట్రో ఇళయరాజా మరియు యువతరాన్ని ఉర్రూతలూగించిన స్వర్గీయ చక్రిల మధురమైన పాటలను సభ్యులు పాడి శ్రోతలను అలరించారు. నేటి సాంకేతిక పరిజ్ఞానంతో సంగీతంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, వాటి ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చుని, గాత్రానికి మరింత వన్నె తెచ్చి వీనుల విందైన అనుభూతిని నేడు అస్వాధకులు పొందుతున్నారని ప్రిన్స్ వంజా అన్నారు. అనంతరం అతిథులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. అతిథుల చేతుల మీదుగా 30 మందికి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు వురు గాయకులు, టీవీ నటులు తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల తోటలకు దరఖాస్తు చేసుకోండి

దువ్వూరు, జులై 24, ప్రభాతవార్త:

ఉపాధి హామీ పథకం ద్వారా 2023-24 సంవత్సరానికి గాను పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తు చేసుకోవాలని ఉపాధి హామీ ఏపీవో రామచంద్రారెడ్డి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ చిన్న కారు రైతులు 5 ఎకరాల లోపు పొలం ఉన్న వారికి అలాగే బోరుబావు, విద్యుత్తు మోటారు ఉన్న వారికి ప్రాధాన్యత ఇస్తారన్నారు. రైతులు ఎవరైనా దరఖాస్తులు చేసుకుంటే వారు పాస్‌బుక్, బ్యాంకు ఖాతా, ఆధార్‌కార్డు, ఉపాధి హామీ జాబ్‌కార్డు కలిగి ఉండాలని తెలిపారు. తోటల పెంపకానికి గుంటలు తీయడానికి, మొక్కలు నాటడానికి యాజమాన్య పద్ధతులు పాటించడానికి వంద శాతం ఉపాధి హామీ నిధులు ఇస్తారన్నారు. మామిడి, జామ, నిమ్మ, దానిమ్మ, మునగ, బత్తాయి తదితర పండ్ల తోటలకు ఈ ప్రోత్సాహం లభిస్తుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీవో తెలిపారు.

## పారిశుద్ద్యంపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు

వీరబల్లి, జూలై 24 ప్రభాతవార్త :



మండలంలోని దిగువ రాచపల్లి పంచాయతీలోని పెద్దూరు కస్పాలో పారిశుధ్య చర్యలపై సోమవారం సర్పంచ్ గంగులమ్మ, అధ్వర్యంలో అధికారులు ఎంపి డిఓ మల్లేశ్వరి, ఈవో అండ్ పిఆర్ డి రామచంద్రా రెడ్డి ఏఈ అర్. డబ్ల్యూ ఎస్ కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి జగదీష్, చంద్రుడులు మురికి కాలువలు మురికి గుంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో వారు మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసర ప్రాంతాల చుట్టూ మురికి నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని, అదేవిధంగా తమ ఇండ్ల నుండి వచ్చే మురికి నీటిని రోడ్లపైకి వదలకుండా గుంతల ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు మురికి నీరు ఇంటి చుట్టూ నిలబడడంతో రకరకాల జబ్బుల వచ్చే అవకాశం ఉందన్నారు. పారిశుద్ధంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, డ్వాక్రా గ్రూపు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దవటం నేకనాపురం గ్రామస్థులపై దాడినితీవ్రంగా ఖండించిన టీడీపీ రాష్ట్రనాయకులు

కడప వైద్యవిభాగం, జులై 24, ప్రభాతవార్త:



రాజంపేట ఎమ్మెల్యే మేడా అనుచరుడు స్మగ్లర్ కుమార్‌రెడ్డి నేకనాపురంలో ఇళ్లపై పడి దాడి చేయడం దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర నాయకులు హరిప్రసాద్, బత్యాల చెంగల్‌రాయుడులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి ఎమ్మెల్యే దాడులు చేయిస్తున్నాడన్నారు. గతంలోనూ మేడా టీడీపీ లో ఉన్నప్పుడు ఓట్లేసిన వారిపైన దాడులు చేయిస్తున్నాడని నేకనాపురంలో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కనీసం మహిళలని చూడకుండా కుమార్‌రెడ్డి దాడి చేస్తే ఎమ్మెల్యే స్మగ్లర్లకు వత్తాసు పలుకుతున్నారన్నారు. రాను న్న ఎన్నికల్లో ఓటమి భయంతోనే ఎమ్మెల్యే టీడీపీ శ్రేణులు, సామాజిక వర్గాన్ని టార్గెట్ చేశారని తెలిపారు. ఇక దాడులు చేస్తే ప్రతి దాడి తప్పదని హెచ్చరించా రు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలుకు అధికారులు సహకరించడంలేదు : సర్పంచ్‌బాషా

పెద్దమండ్యం జూలై 24 ప్రభాతవార్త



మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలుకు అధికారు సహకరించడం లేదని సోమవారం జరిగిన గ్రీవెన్స్‌డేలో ఎంపిపి పూర్ణచంద్రికా రమేష్ వద్ద సర్పంచ్ బాషా ఆవేదన వ్యక్తం చేశారు. హౌసింగ్ లో పనులు వేగవంతంగా జరుగుతున్నాయని బిల్లులోజాప్యం జరుగుతుందని అన్నారు. పిల్లర్లకు బిల్లుపెట్టడం కుదరదని బేస్‌మెంట్ పూర్తిఅయితేనే బిల్లులు పెట్టడం జరుగుతుందని హౌసింగ్ ఏఈ సందీప్ అన్నారు. విద్యుత్ సరఫారా నిలిపివేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని, దీంతో పనులు నత్తనడకన సాగుతున్నాయని అన్నారు. దీనివల్ల ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత వస్తూందని తెలిపారు. అధికారులు పూర్తి సహకారం అందించి బిల్లులు మంజూరు చేయాలని ఎంపిపి కోరారు. అన్నిశాఖల్లో అధికారులు పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా మరింత బలోపేతం కావాలి

**డెయిరీ ఏపీఎం సుజాత**

కలికిరి, జులై 24, ప్రభాతవార్త:



మహిళలు మండల సమాఖ్య నుంచి తీసుకున్న రుణాలతో ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని డెయిరీ ఏపీఎం సుజాత వెలుగు సభ్యులకు సూచించారు. సోమవారం కలికిరిలోని ఆర్.ఎస్.కల్యాణమండపంలో కలికిరి మండల సమాఖ్య పరస్పర సహాయక సహకార పొదుపు పరపతి సంఘం యొక్క 20వ వార్షిక సర్వసభ్య సమావేశం కలికిరి మండలం ఇన్‌ఛార్జి ఏపీఎం మరియు ఏరియా కోఆర్డినేటర్ రూతు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా రూతు మాట్లాడుతూ మండల సమాఖ్య నిధి రూ.8.72 లక్షలు, నికర ఆదాయం రూ.2.50కోట్లు ఉన్నట్లు పేర్కొన్నారు. గ్రామ సంఘాలకు అప్పులుగా డొనేషన్ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం కలికిరి మండల సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. అధ్యక్షురాలుగా గీత, ఉపాధ్యక్షురాలుగా జ్యోతి, కార్యదర్శిగా గంగాదేవి, సంయుక్త కార్యదర్శిగా చంద్రకళ, కోశాధికారిగా చాముండేశ్వరిలను ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు మధుబాబు, ఏకాంభరం, చంద్రకళ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సురభి కాలనీ సమస్యలపై ఆర్డీఓకు ఫిర్యాదు

మదనపల్లె, జులై 24 ప్రభాతవార్త :

రూరల్ మండలం అంకిశెట్టిపల్లె పంచాయితీ సురభీ కాలనీలో మురుగు నీటి కాలువల కోసం తీసిన గుంతల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సోమవారం స్పందనాలో ఆర్డీఓ ఎంఎస్మురళికి ఫిర్యాదుచేశారు. బివైఎస్ అధ్యక్షులు పునిత్ ఆధ్వర్యంలో ఆర్డీఓకు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురభీ కాలనీనందు పలుచోట్ల కాలువల కోసం గుంతల తీసి కాలువలు నిర్మించకుండా వదిలివేయడం వల్ల ప్రజలు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఆ ప్రాంతలో స్మైల్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్ ఉన్నందున పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.స్కూల్ ఎదుట గుంతలు తీసి కాలువలు వేసి ర్యాంపు వేయకపోవడంతో స్కూల్‌కు వెళ్లేందుకు పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికే గుంతల్లో పడి విద్యార్థులు గాయాలకు గురయ్యారన్నారు. అధికారులు స్పందించి కాలువ నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు హరీష్, చిరు, నవీన్, వేణు, బాబ, కుమార్, బాలాజి తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ఫోటో గ్రాఫర్ల అధ్యక్షులుగా రెడ్డిప్రసాద్

మదనపల్లె, జులై 24 ప్రభాతవార్త :



మదనపల్లె ఫోటో, వీడియో గ్రాపర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం అధ్యక్షులుగా రెడ్డిప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. సోమవారం అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. కమిటీలో ఉపాధ్యక్షులుగా భరత్‌కుమార్, సెక్రటరీగా అవినాష్, జాయింట్‌సెక్రటరీగా శివకుమార్, విశ్వనాథ్, ట్రెజరర్‌గా తేజలను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షులు రెడ్డిప్రసాద్ మాట్లాడుతూ మదనపల్లె ఫోటో, వీడియోగ్రాఫర్ల సమస్యలపరిష్కారానికి కృషిచేస్తానన్నారు.

## దళితుల దాడులపై బివైఎస్ నిరసనలు

మదనపల్లె, జులై 24 ప్రభాతవార్త :




రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ బహుజన యువసేన బివైఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా అధ్యక్షులు పునిత్ మాట్లాడుతూ దేశంలో అనేక ప్రాంతాల్లో దళతులపైన, బహుజనులపైన నిత్యం దాడులు, విధ్వంసం, వివక్షత జరుగుతోందన్నారు. చంద్రయానం ఆకాశం పైన వదిలి పరిశోదన చేస్తున్న మేదావులు భూమిపై జరుగుతున్నటువంటి సంఘటనలపై పరిశీలన చేయాలని కోరారు. ప్రజాస్వామ్య వాదులు, విద్యావంతులు, మేధావులు ఇలాంటి సంఘటనలను ఖండించాలన్నారు. ఇటీవల ఒంగోలులో గిరిజన యువకుడు నవీన మీద దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరీష్, చిరు, నవీన్, బాబ, వేణు, గణేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపితో రాయలసీమకు ఉపయోగం లేదు

### రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాపరెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, జులై 24, ప్రభాతవార్త

మొన్నటి బిజెపి రాయలసీమ కార్యవర్గం సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షు రాలు పురందరేశ్వరి రాయలసీమ డిక్లరేషన్ కు కట్టుబడి ఉన్నామని ప్రకటించిందని,కానీ ఇప్పటివరకు రాయలసీమకు బిజెపి ఎటువంటి న్యాయం చేయలేదని,సిద్దేశ్వరం బ్రిడ్జి కం బ్యారేజ్ కావాలని రాయలసీమ వాసులు ఆందోళనలు చేస్తున్న పట్టించుకునే వారు ఎవరూ లేరని, అమరావతి రాజ ధానిని సమర్థిస్తూ ఉన్నామని ప్రకటనలు చేస్తూ ఉన్నారని, రాయలసీమలో ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఒక్క పరిశ్రమ ఏర్పాటు కాలేదని, ఎయిమ్స్ లాంటి కేంద్ర సంస్థలను మంగళగిరికి తరలించారని, పదేపదే రాయలసీమ డిక్లరేషన్ అంటూ రాయలసీమకు ద్రోహం చేయొద్దని రాయల సీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాపరెడ్డి ఒక ప్రకటన లో విమర్శించారు. కృషి సించాయ్ యోజన పథకం ద్వారా ఆంధ్ర ప్రాంతంలో పలు ప్రాజెక్టులు నిర్మించారని, రాయలసీమకు ద్రోహం చేసే అప్పర్ భద్ర ప్రాజెక్టుకు వేల కోట్లు కేటాయించారని, జాతీయ ప్రాజెక్టుగా చెప్పారని, గుండ్రేవుల ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి నిధులు కేటాయించాలని ములపాక ప్రతాప్ రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పదే పదే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించక ముందే, బిజెపి ప్రభుత్వం ఇప్పటివరకు రాయలసీమకు ఏం న్యాయం చేశారని లెక్కలతో సహా వివరించాలని, ఈ విషయంలో బిజెపి రాష్ట్ర నాయకత్వానికి కేంద్ర ప్రభుత్వానికి సవాల్ విసురు తున్నామన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు

### టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు

ప్రొద్దుటూరు జులై 24, ప్రభాతవార్త



రాజకీయాలలో చురుకుగా పాల్గొం టూ కూడు గూడు గుడ్డ అన్న ఎన్టీఆర్ నినాదమే తనకు స్ఫూర్తిగా మొదటి సేవా కార్యక్రమంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసి దిగ్విజయంగా కొనసాగిస్తున్నట్లు టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు పేర్కొన్నారు. సోమవారం పిఎన్ఆర్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచ మల్లు వారి రాజన్న భోజనం ఏర్పాటుపై చేసిన వ్యాఖ్యలకు ఆయన ఘాటుగా స్పందించారు. రాజకీయాలకు అతీతంగా ఎలాంటి ప్రయోజనం రాచ మల్లు వారి రాజన్న భోజనం సేవా కార్యక్రమాన్ని ప్రారంభించామని ఎమ్మెల్యే రాచ మల్లు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నిజంగా రాజకీయ ప్రయో జనం లేకపోతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినాయకుల ఫోటోలు జెండా రంగుల తో భోజనశాల ఏర్పాటు చేయడం లోని ఆంతర్యం ప్రజలు గమనిస్తు న్నారన్నారు. పేదవాడి ఆకలి తీర్చేది తెలుగుదేశం పార్టీనేనని, నిరుపేదల ఆహార భద్రతకు ఎన్టీఆర్ రూ.2కే కిలో బియ్యం పథకం ప్రవేశ పెడితే. చంద్రబాబు రూ.5కే అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు ఆహారం అందిం చా రన్నారు. కార్మికులు పనులు చేసుకుని అన్న క్యాంటీన్లలో రూ.5 చెల్లించి కడుపు నిండా అన్నం తింటుంటే సీఎం జగన్ దీనిని రద్దు చేసి వాళ్ల కడుపు కొట్టారని ఆరోపించారు. అందుకే రాజకీయాలలో చురుకుగా పాల్గొని మరింత మెరుగైన సేవలు ప్రజ లకు అందించేందుకే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్లు ఏర్పా టు చేసినట్లు స్పష్టం చేశారు. అధిష్టానం పార్టీ టికెట్ ఇస్తే ప్రజా సేవ చేస్తానన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ప్రభుత్వ సాయంతో కొంత, నా సొంత నిధులతో పేద ప్రజలకు సేవలు అందిస్తానన్నారు. అన్న క్యాంటీన్‌కు ఎమ్మెల్యే రాచమల్లు ను స్వాగతి స్తున్నామని ఎప్పుడైనా మా అన్న క్యాంటీన్ వచ్చి భోజనం చేసి పోవచ్చు అన్నా రు. తెలుగుదేశం పార్టీలో టికెట్ల కోసమే గుంపులుగా ఉన్నామని టికెట్ ఎవరికి వచ్చినా అందరం కలిసి తెలుగుదేశం పార్టీని గెలిపించు కుంటామన్నారు. ప్రతి సారి శివపార్వతుల సాక్షిగా అంటూ దేవుళ్ళను సాక్షు లను చేయడం సరికా దన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే దేవుళ్ళని ప్రజల సాక్షిగా మాట్లాడాలి తప్ప దేవుళ్లను కాదన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ముక్తియార్, తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, శెట్టిపల్లి ప్రభాకర్ రెడ్డి, మాజీకౌన్సిలర్ పాణ్యం సుబ్బరాయుడు, సిద్దయ్య పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో పాలదిగుబడి పెంచవచ్చు

గాలివీడు జులై 24, ప్రభాతవార్త



పశువులకు పౌష్టికాహారం అందిం చడం ద్వారా పాలదిగుబడి పెంచుకో వచ్చని మండల పశువైద్యాధికారి భాస్క ర్ పేర్కొన్నారు. సోమవారం మండలం లోని గోరాన్ చెరువు గ్రామం రైతు భరోసా కేంద్రంలో రైతులతో కలసి 'పశు విజ్ఞాన బడి' శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులు యదకు రాకపోవడం, తిరిగి పొర్లడం వంటి సమస్య లు నివారించడంతో పాటు పాలదిగుబడి రైతులకు ఆదాయాన్ని పెంచామే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు.అందుకు గాను రైతులు పశువులకు తగిన పౌష్టికాహారం, మినరల్ మిక్చర్,నట్టల నివారణ చర్యలు తీసుకోవా లన్నారు. చూలు నిలవకపోతే వెంటనే పశువైద్యుని సలహాల మేరకు చికిత్స చేయించాలన్నారు. చివరగా రైతుభరోసా కేంద్రం వద్దకు రైతులు తీసుకు వచ్చిన పశువులకు వైద్యపరీక్షలు నిర్వహించి చికిత్స చేశారు. కార్యక్రమంలో పశు సంవర్ధక సహాయకులు రఘునాథ్,రైతులు పాల్గొన్నారు.

## కలికిరి స్టేట్‌బ్యాంక్ ఖాతాల నుంచి నగదు మాయం

### – లబోదిబోమంటున్న ఖాతాదారులు

కలికిరి, జులై 24, ప్రభాతవార్త:

కలికిరిలోని బరోడా బ్యాంక్‌లో కోట్లాది రూపాయలు అవకతవకలు జరిగి వీధిన పడ్డ ఖాతాదారుల ఆందోళనలు మరువక ముందే మళ్లీ కలికిరి స్టేట్‌బ్యాంక్ లో దాచుకున్న ఖాతాదారుల నగదు మాయం కావడం కలికిరిలో పెద్ద చర్చ నీయాంశంగా మారింది. కలికిరి స్టేట్ బ్యాంక్‌లో దాచుకున్న పలువురు రైతుల నగదు తమ ఖాతాల నుంచి సైబర్ క్రైం ద్వారా నగదు మాయం అయ్యింది. కలికిరికి చెందిన వెంకటరెడ్డి రైతు ఖాతా నుంచి రూ.38వేలు, జనార్ధన్‌రెడ్డి ఖాతా నుంచి రూ.39వేలు, క్రాస్‌రోడ్డు సహదేవరెడ్డి ఖాతా నుంచి రూ.20వేలు, శాకంవారిపల్లె రైతు శంకర్‌రెడ్డి ఖాతా నుంచి రూ.28వేలు మాయం అయ్యింది. రైతులకు ఎలాంటి ఓటీపీ రాకుండానే రూ.10 నుంచి రూ.40వేలు మాయం కావడం కలికిరిలో చోటు చేసుకుంది. ఎంతో పగడ్బందీగా స్టేట్ బ్యాంక్‌లో లావా దేవీలు జరుగుతుంటాయని ఖాతాదారుల నమ్మకం. ఆ నమ్మకంతోనే పలు వురు స్టేట్‌బ్యాంక్‌లో నగదు జమ చేస్తుంటారు. ఈనెల 19వ తేదీ నుంచి పలు వురికి లక్షలాది రూపాయలు తమ ఖాతాల నుంచి మాయం అవుతుండడంతో పలువురు ఖాతాదారులు ఆందోళనకు గురవుతున్నారు. ఇకనైనా బ్యాంక్ అధికారు లు సైబర్ క్రైంకు చెందిన ఉన్నతాధికారులు స్పందించి రైతుల ఖాతా నుంచి మాయం అవుతున్న నగదు చోరీలపై దృష్టి సారించి ఖాతాదారులను ఆదు కోవాల్సి ఉంది.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### – జిల్లా వైద్యాధికారి కొండయ్య

సంబేపల్లె, జులై 24, ప్రభాతవార్త:



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధి కారి కొండయ్య తెలిపారు. సోమవారం ఎర్రగుంట్ల జగనన్న కాలనీలో వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ జ్వరాల పట్ల ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని జ్వరం వచ్చిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త పరీక్షలు చేయించు కోవాలన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని మందులు అందు బాటులో ఉన్నాయన్నారు. జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ అందరూ జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు దోమతెరలు వాడాలని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచు కోవాలని ఫ్రైడేని డ్రైడేగా పాటించాలని సూచించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డా.మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో వైద్యులు డా.అక్రం, డా.జ్యోతి, మలే రియా సబ్ యూనిట్ అధికారి ప్రసాద్ యాదవ్, వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో జీఎస్ రాణి, హెచ్ఈ బలరామరాజు, సదాశివారెడ్డి, ఎల్సీలు రమణ, వెంకటరమణారెడ్డి, హెల్త్ అసిస్టెంట్ రవిశంకర్, ఏఎన్ఎం కె.భాగ్యలక్ష్మి, వైద్య సిబ్బంది, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## శ్మశానానికి స్థలం విరాళంగా ఇచ్చిన ఇరగంరెడ్డి నాగేశ్వర్‌రెడ్డి

ఖాజీపేట జులై 24, ప్రభాతవార్త



రహమత్ ఖాన్‌పల్లికి చెంది న వైకాపా నాయకులు ఇరగం రెడ్డి నాగేశ్వర్ రెడ్డి తన సొంత స్థలాన్ని తన గ్రామం స్మశాన వాటిక కోసం విరాళంగా ప్రకటించారు వివరాల్లోకి వెళితే ఖాజీపేట మండల వైకాపా నాయకులు ఇరగం రెడ్డి నాగేశ్వరరెడ్డి స్వగ్రామం రహమత్ ఖాన్‌పల్లి గ్రామానికి సంబంధిం చిన స్మశానానికి భూమి లేక గ్రామస్తులు ఇబ్బందులు పడేవారు. దాతృత్వపు మనసు కలిగిన వైకాపా నాయకులు పుల్లూరు మాజీ వైస్ సర్పంచ్ ఇరగం రెడ్డి నాగేశ్వర్ రెడ్డి గ్రామస్తుల ఇబ్బందులను గమనించి హైవేకు పక్కనే ఉన్న 18 లక్షల రూపాయల విలువైన తన 18 సెంట్లు స్థలాన్ని స్మశానం కొరకు విరాళం గా ప్రకటించారు. ఆయన దాతృత్వాన్ని మెచ్చుకుంటూ ఏపీఐఐసీ డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ పుల్లూరు పంచాయతీకి నాగేశ్వర్ రెడ్డి నాన్నగారు వీరారెడ్డి చేసిన సేవలు ఎనలేనివని అదేబాటలో ఆయన తన యు డు నాగేశ్వర్ రెడ్డి కూడా పయనించడం ఆనందదాయకమని కొనియా డారు. సన్మానకార్యక్రమంలో ఆంజనేయ కొట్టాలు సర్పంచ్ పెద్దిరెడ్డి, రహ్మత్ ఖాన్ పల్లి సుబ్బారెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యంకి వెంకట రమణయ్య 133వ జయంతి వేడుకలు

ప్రొద్దుటూరు జులై 24, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణం రామేశ్వరం బాలబాలిక గ్రంథాలయంలో సోమ వా రం గ్రంథాలయ పితామహుడు పద్మశ్రీ అయ్యంకి వెంకట రమణయ్య 133వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పుట్టపర్తి సాహితీ పీఠం కార్యదర్శి జింకా సుబ్రమణ్యం విశ్రాంత తెలు గు పండితులు వి. మునిభాస్కర్ రాజులు పూలమాల వేసి నివాళు లర్పిం చారు. ఈ సందర్భంగా జింకా సుబ్రమణ్యం మాట్లాడుతూ అయ్యంకి వెంకట రమణయ్య ఆయుర్వేద ప్రకృతి వైద్యంలో సిద్ధహస్తులన్నారు. పత్రికా సంపాద కునిగా గ్రంథాలయ సర్వస్వం అనే పత్రికను నిర్వహించారన్నారు. మరో ఉప న్యాసకులు యం.భాస్కర్ రాజు మాట్లాడుతూ అయ్యంకి అనేక గ్రంథాలయా లను స్థాపించి పద్మశ్రీ పురస్కారం అందుకున్నారన్నారు. విశ్రాం త హిందీ పండితుడు దేవీ సత్యనారాయణ మాట్లాడుతూ 1916లో ఆంధ్ర సాహిత్య పత్రికను స్థాపించి రాయప్రోలు, శ్రీశ్రీ రచనలను ప్రచురించి ప్రజ లలో చైతన్యం కల్గించేందుకు కృషిచేసిన మహానుభావుడు. అయ్యంకి అని కొని యాడారు. కార్యక్రమంలో గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రాంసాహెబ్ విశ్రాంత వైమానికదళ అసిస్టెంట్ ఇంజనీర్ వెంకట కొండయ్య, శ్రీనివాసుల రెడ్డి, స్వాతి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ

ప్రొద్దుటూరు జులై 24, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలోని వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళలకు రెండవ విడత ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఆప్కాబ్ చైర్పర్సన్ మల్లెల ఝాన్సీ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఉన్నతమైన స్థానాలకు ఎదిగేందుకు నాబార్డు ద్వారా అన్ని విధాల సహకారం అందిస్తామని పేర్కొన్నారు. మహిళలు కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగు పరుచుకు నేందుకు నాబార్డు ద్వారా అందించే సబ్సిడీ రుణాలు సద్వినియోగం చేసు కోవాలని కోరారు. వికసిత ఫౌండేషన్ నిర్వ హిస్తున్న కుట్టు మిషన్ శిక్షణ బాగా ఉపయోగ పడుతుందని తెలిపారు. మహిళలు ఇలాంటి శిక్షణ కార్యక్రమంలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆహార ధాన్యాల ద్వారా తయారు చేసే చిరు పరిశ్రమలను స్థాపించుటకు మహిళలు ముందడుగు వేయాలని చెప్పారు. కార్యక్రమంలో వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మీదేవి, ట్రైనర్ దేవిక పాల్గొన్నారు.

## అసత్య ఆరోపణలు చేయడం తగదు

### మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి

ప్రొద్దుటూరు జులై 24, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కుటుంబ సభ్యులు భూ దందాకు పాల్పడుతున్నా రన్న అసత్య ఆరోపణలు చేయడం మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డికి తగదని మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి విమర్శించారు సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ చైర్పర్సన్ ఛాంబర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వరద వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. తాము వెయ్యి కోట్ల రూపాయలు సంపా దించి అభివృద్ధి చెందినట్లు, ప్రొద్దుటూరు అభివృద్ధిని గాలికి వదిలేసారంటూ వరద చేసిన ఆరోపణలలో పస లేదన్నారు, తన బావ, ఎమ్మెల్యే రాచమల్లు అన్న రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం ద్వారా డబ్బులు సంపాదించారు తప్ప, అవినీతికి అక్రమాలకు ఎక్కడ పాల్పడిన దాఖలాలు లేవని, తమ వల్ల ఎవరు నష్టపోలేదని, అలా ఎవరైనా ఫ్లాట్ కొనుగోలుదారులు తమవల్ల నష్టపోయినట్లు కానీ ఇతరత్రా క్రయవిక్రయాల ద్వారా మోసపోయి నట్లు తమ దృష్టికి వస్తే తాము వారు కొనుగోలు చేసిన ప్లాట్ల ప్రస్తుత మార్కెట్ విలువ వారికి చెల్లించి, కట్టిన డబ్బులకు వడ్డీతో సహా చెల్లింపులు చేస్తామని సవాల్ విసిరారు. ఇకనైనా నిజాలు తెలుసుకొని మాట్లాడాలని వరదకు సూచిం చారు. సమావేశంలో కౌన్సిలర్ కమల్ భాష వైసిపి నాయకులు పోసా భాస్కర్ లు పాల్గొన్నారు.

## మున్సిపల్ గాంధీ పార్కు పరిశుభ్రత పరిరక్షణ ప్రజల బాధ్యత

### పార్కులోకి తినుబండారాలు తెస్తే రూ.500లు జరిమానా

### కమిషనర్ వెంకటరమణయ్య

ప్రొద్దుటూరు జులై 24, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని గాంధీ పార్క్ పరిరక్షణ పరి శుభ్రంగా ఉంచడం ప్రజల బాధ్యత అని పార్కులోకి తినుబండారాలతో వస్తే 500 లు రూపాయలు జరిమానా విధించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ పీవీ రమణయ్య పేర్కొన్నారు. సోమవారం మునిసిపల్ ఆలయంలో కమిషనర్ వెంకట రమణయ్య పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దాదాపు నాలుగు కోట్ల 50 లక్షల రూపాయల వ్యయం తో ప్రొద్దుటూరులోని మున్సిపల్ గాంధీ పార్కు శోభాయమానంగా ఆహ్లాదకర మైన వాతావరణం ప్రజలకు వినోదాన్ని కల్పిస్తూ ఆధునీకరణ పనులు చేపట్టి రాష్ట్ర హోంశాఖ మాత్యులు తానేటి వనిత, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మాత్యులు ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాదరెడ్డి, మున్సి పల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు చేతుల మీదుగా ప్రారంభించా మన్నారు. కాగా పార్కు పరిశుభ్రత పరిరక్షణ ప్రజల చేతిలో ఉందని ఆయన పేర్కొన్నారు. పార్క్ ప్రవేశానికి ఎటువంటి రుసుము చెల్లించనక్కర్లేదని, ప్రజల సౌకర్యార్థం పార్కు నందు క్యాంటీన్ ఏర్పాటు చేశామని, పలు సమస్యల కారణంగా ప్రజలు బయట నుంచి తెచ్చుకున్న తినుబండారాలు ఏవి కూడా ఇకపై పార్కులోనికి అనుమతించబోమని ఆయన తెలిపారు. చిన్నారుల కోసం ఏర్పాటుచేసిన ఆట వస్తువులను పరిమితికి మించి ఉపయోగించటం వలన ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదని, పార్కులో తినుబండారాల వ్యర్థాలు ప్రజలు వేసిన ఎడల అట్టివారికి 500 రూపాయల జరిమానా విధించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. పార్కు నిర్వాహణలో భాగంగా మున్సిపాలిటీ కొన్ని నియమ నిబంధనలు అమలు చేస్తోందని వాటికి ప్రజలు సహకరించి పార్కు పరిశుభ్రంగా ఉంచేందుకు నిబంధనలను పాటించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి

### టిడిపి మండలాధ్యక్షుడు భానుగోపాల్‌రాజు

వీరబల్లి జులై 24, ప్రభాతవార్త



18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసు కోవాలని వీరబల్లి మండల టిడిపి అధ్య క్షులు ఎం.బానుగోపాల్ రాజు పేర్కొ న్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన పలువురు బిఎల్ఏలు, నాయ కులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న సమగ్ర ఓటరు సర్వే ఆగస్టు 21 వరకు కొనసాగుతుందని ఆ సర్వేలో తెలుగుదేశం పార్టీకి చెందిన బిల్ఏలు తమ విధులను నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి పోలింగ్ బూత్ కు సంబంధించిన తమ బిఎల్ఏ లు ఓటర్ల జాబితాను పరిశీలిస్తున్నారని డబుల్ ఎంట్రీలు, నకిలీ ఓట్లను గుర్తిస్తున్నారన్నారు. చనిపోయిన వారి ఓట్లను కూడా గుర్తించడం జరుగుతుంది అని చెప్పారు. 2024 జనవరి 1వ తేదీకి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ విధిగా తమ ఓటు నమోదు చేసుకొని వచ్చే ఎన్నికలలో యువత తమ పాత్రను పోషించాలన్నారు. ఓటర్ల పేర్లు, నియోజకవర్గాల పేర్లు, చిరునామాల చేర్పులు మార్పులు తప్పొప్పులను సరిచేయడం వంటివి ఈ సర్వేలో పరిశీలిస్తున్నారన్నారు. కావున ప్రతి ఓటరు ఓటర్ల జాబితాలో తప్పు ఒప్పులు ఏమైనా ఉంటే సరిదిద్దుకోవచ్చని తెలిపారు. బి ఎల్ ఏ లు ముఖ్యంగా ఎన్నికల కమిషన్ నియమించిన బిఎల్ఓలతో కలిసి డోర్ టు డోర్ సర్వేలో పాల్గొంటారన్నారు. సమగ్ర ఓటర్ సర్వేలో తమ పార్టీకి చెందిన బి ఎల్ ఏ లు పాల్గొని ఓటర్ జాబితా సక్రమంగా పరిశీలించేలా సహకారం అందిస్తారని అందుకు అధికారులు కూడా సహకరించాలని ఆయన కోరారు ఈ కార్య క్రమంలో బిఎల్ఏలతోపాటు సీనియర్ నాయకులు ఆంజనేయ రెడ్డి ,గంగయ్య ,దుర్గం ఆంజనేయులు, నేతి రమేష్‌బాబు, రామకృష్ణంరాజు, సుధాకర్, ప్రసాద్ రాజు, భాస్కర్, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలుర వసతి గృహంలో న్యాయవిజ్ఞాన సదస్సు

కడప లీగల్, జులై 24, ప్రభాతవార్త:

నగరంలోని ప్రభుత్వ బాలుర వసతి గృహం, ప్రభుత్వ పరిశీలన గృహాన్ని సోమ వారం అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ ఎం.ప్రదీప్‌కుమార్ పరిశీలించారు. అనంతరం ఆయన న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పిల్లలకు అందుతున్న వసతి, సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లను తనిఖీ చేశారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015 వివరించారు. పిల్లల పట్ల ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు వహించాలని ఆదేశించారు. రక్షణ సలహా వ్యవస్థ (ఎల్ఏడీసీఎస్), ఉచిత న్యాయ సహాయం వంటి అంశాలను గురించి వివరిం చారు. కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర వసతిగృహం సూపరింటెండెంట్ పిల్లలు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహన తనిఖీలు

వీరబల్లి జులై 24, ప్రభాతవార్త



మండలంలోని సోమవారం వడ్డేపల్లి వద్దగల పప్పుకుంట క్రాస్ దగ్గర సోమవారం ఎస్సై చంద్రమోహన్ వాహా నాలు తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా ఆయన సరైన రికార్డులు లేని వాహనాలకు, లైసెన్స్‌లు లేని వాహన చోదకులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డు తూ వాహనదారులు ఎప్పుడు తమ వెంట వాహనానికి సంబంధించిన రికార్డు లు డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలన్నారు ద్విచక్ర వాహనదారులు ఎప్పుడు హెల్మెట్ల వాడాలన్నారు. ద్విచక్ర వాహనదారులు సురక్షితంగా తమ గమ్య స్థానాలు చేరాలంటే వాహనానికి రికార్డులతో పాటు హెల్మెట్ తప్పనిసరి అన్నా రు. మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. ముఖ్యంగా పెద్దలు తమ చిన్న పిల్లలకు వాహనాలు ఇచ్చి పంపరాదు అన్నారు. ఈ కార్య క్రమంలో ఆయన తో పాటు పంచాయతీ సెక్రెటరీ చంద్రుడు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## యుపిఎస్సి విజేత ధర్మానాయక్‌కు వైవీయూ విసి ప్రశంసలు

వైవీయూ జులై 24, ప్రభాతవార్త



యోగివేమన విశ్వవిద్యాలయం జర్న లిజం శాఖ పూర్వ విద్యార్థి బి. ధర్మా నాయక్ ను ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్, కుల సచివులు ఆచార్య వైపి. వెంకటసుబ్బయ్య ప్రశంసించారు. ధర్మానాయక్ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ (ఐఐఎస్) మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్ కాస్టింగ్ శాఖలో సీనియర్ గ్రేడ్ గెజిటెడ్ ఆఫీసర్ పోస్టుకు ఎంపికైన సందర్భంగా తమ విశ్వవిద్యాలయ ఉపకులపతిని, కుల సచివులను జర్నలిజం శాఖ అధిపతి డా. టి శ్యామ్ స్వరూప్ ఆధ్వర్యంలో వెళ్లి కలిశారు. సుండుపల్లె మండలం, వైఎన్ పాళెం కుప్ప గుట్టపల్లెకు చెందిన ధర్మానాయక్ 2017- 19 విద్యా సంవత్సరంలో వై వి యు జర్నలిజం అండ్ కమ్యూనికేషన్ లో పీజీ చదివారని జర్నలిజం శాఖ విభాగాధి పతి వివరించారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధిం చి, ఢిల్లీలో జరిగిన ఇంటర్వ్యూలో 267 మందితో పోటీ పడి ఎస్ టి కేటగిరీలో రాణించినట్లు తెలిపారు. జాతీయస్థాయి పరీక్షల్లో రాణించి జర్నలిజం శాఖ, విశ్వవిద్యాలయ కీర్తిని నిలిపేలా శ్రమించిన ధర్మా నాయక్ వైవియు సొంత శాఖ విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని ఉప కులపతి సూచించారు. విశ్వవిద్యాల యంతో అనుబంధాన్ని కొనసాగిస్తూ ఇక్కడ విద్యార్థులకు ప్రయో జనకరమైన సూచనలు సలహాలు ఇవ్వాలని తెలిపారు. కుల సచివులు ఆచార్య వైపి వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ యూపీ ఎస్సీ వంటి జాతీయ పరీక్షల్లో జర్నలిజం విద్యార్థి రాణించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుత విద్యా ర్థులు ఇతనిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. యూపీఎస్సి విజేత ధర్మా నాయక్ మాట్లాడుతూ వైవీయూ జర్నలిజం శాఖ హెచ్ఓడీ, అధ్యాపకుల మార్గ దర్శకత్వం తన విజయానికి ఎంతగానో దోహద పడిందన్నారు. కార్య క్రమం లో జర్నలిజం శాఖ అధ్యాపకులు డాక్టర్ టి.సురేష్ బాబు పాల్గొన్నారు.

## రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందంజ

### వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి

గాలివీడు జులై 24, ప్రభాతవార్త



వైసీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమా లతో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషణ్ రెడ్డి పేర్కొ న్నారు. సోమవారం మండలకేంద్రం గాలి వీడు గ్రామ పంచాయతీ పరిధిలో డిలక్స్ హోటల్ దగ్గర సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ నిర్వహిం చా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రభుత్వంలో గాలివీడు పంచాయతీ అభివృద్ధి మెరు గ్గా సాగుతుందన్నారు. పంచాయతీ పరిధిలో ఎక్కడ రోడ్డు సమస్య రాకుండా చూస్తున్నామన్నారు. అన్నిరకాలుగా మౌళిక సదుపాయాల కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో సచివాలయ జేసీఎస్ కన్వీనర్ షేక్ ఖాదర్ మోహియుద్దీన్, ఆది నారాయణ రెడ్డి,సుబ్బారెడ్డి బీసీ నాయకులు బండి పరుశురాం,షేక్ మక్బుల్, షాన్వాజ్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష.. ప్రతి కుటుంబానికి రక్ష

కమలాపురం, జులై 24, ప్రభాతవార్త:



జగనన్న సురక్ష కార్యక్రమంలో భా గం గా జంబాపురం పంచాయతీ సచివా లయంలో 11 రకాల సర్టిఫికెట్లు వార్డు సచివాలయాలలో ఎలాంటి రుసుము లేకుండా ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, సి.కె.దిన్నె జడ్పీటీసీ నరేన్ రామాంజుల రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ నన్న ప్రభుత్వంలో పథకమైనా, సర్టిఫికెట్ అయినా ఇంటి దగ్గరకు అంద జేయడం జరుగుతోందని ఎక్కడా లేని విధంగా పాలన చేయడం జగన్‌కే సాధ్య మన్నారు. కార్యక్రమంలో మండల, స్థానిక నాయ కులు, ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## భూ సమస్యలను సామరస్యంగా పరిష్కరించాలి

### మట్లి సర్పంచ్ నాగార్జునాచారి

వీరబల్లి జులై 24, ప్రభాతవార్త



భూ సమస్యలను సామరస్యంగా పరిష్కరించాలని మట్లి సర్పంచ్ సోమా రపు నాగర్జునాచారి స్థానిక తహసిల్దార్ మహేశ్వర్ రెడ్డిని కోరారు. సోమవారం ఆయన మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్‌ను కలిసి శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ తో మాట్లాడుతూ ఏమైనా భూసమస్యలు వచ్చినప్పుడు క్షుణ్ణంగా పరిశీలించి రికార్డుల ఆధారంగా సమస్యలను పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని ఆయన కోరారు. మండలంలో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నట్లు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు తాసిల్దార్ స్పందించి సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే కచ్చితం గా ఆధారాలను పరిశీలించి సమస్యలను పరిష్కరించడమే కాకుండా ప్రతి ఒక్కరికి న్యాయబద్ధంగా న్యాయం చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో మట్లి పంచాయతీ నాయకులు భూషణం నాయుడు, ధర్మయ్య , తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బిఎల్ఓలు పార్టీలకతీతంగా పని చేయాలి

రామాపురం జులై 24, ప్రభాతవార్త



మండలంలోని బూతు లెవల్ ఆఫీ సర్లు కచ్చితంగా పనిచేయాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది రేవుల రమేష్‌రెడ్డి టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ రామ కృష్ణ గౌడ్ కోరారు. సోమవారం వారు తాసిల్దార్‌కు వినతి పత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా వారు తాసిల్దార్‌తో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో బిఎల్ఓ లు నిష్పక్షపాతంగా ఓటర్లను గుర్తించి అనర్హులను తీసివేసి నిజాయితీగా ఓటర్ వెరిఫికేషన్ చేయాలన్నారు. కొన్నిచోట్ల ఓటర్ వెరిఫికేషన్‌లో టిడిపి కార్యకర్తలను సంప్రదించలేదని తప్పుడు ఓట్లను గుర్తిం చేటప్పుడు టిడిపి వారిని కూడా భాగస్వాములుగా చూడాలని తాసిల్దార్ ను కోరారు. కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు నాగ భూషణ్ రెడ్డి, సరస్వతి పల్లి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రవాస తెలుగు వారు ఒకరికొకరు సహకరించుకోవాలి

### మలిశెట్టి సుబ్బరాయుడు

కడప జులై 24, ప్రభాతవార్త



భారతదేశం నుంచి ఉద్యోగ రీత్యా యూఎస్ఏకి వచ్చిన ప్రవాస తెలుగువారు కష్టాలు వచ్చినప్పుడు ఒకరి కొకరు సహాయం చేసుకోవాలని సీనియర్ జర్నలిస్టు ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు సీమప్రభ ఎడిటర్ మలిశెట్టి సుబ్బ రాయుడు అన్నారు. ఆదివారం స్ఫూర్తి కమిటీ వారు ఆయనకు ఏర్పాటు చేసిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. (తెలుగు ప్రవాస వారి కమిటీ స్ఫూర్తి ). ఈ సందర్భముగా మలిశెట్టి సుబ్బరాయుడు మాట్లాడుతూ ఎన్నో వేల మైళ్ల దూరం వచ్చారని, కష్టపడి ఉద్యోగాలు, మీరు ఇంత ఉన్నత స్థితికి తీసుకొని వచ్చిన తల్లిదండ్రులను మరవకూడదని వారి బాగోగులు మీ కర్తవ్యం అని అన్నారు. జర్నలిస్టు వృత్తి కత్తిలాంటి సాము అన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన మాజీ జడ్పిటిసి సత్యనారాయణ మాట్లా డుతూ రాజకీయాలు మంట కలిసిపోయాయి అని పేర్కొన్నారు. రాంపురి మురళి గౌడ్ మాట్లాడు తూ ఇక్కడివారు తెలుగు మరిచిపోకుండా ప్రతి ఏటా 7000 మందికి తెలుగు నేర్పుతున్నామన్నారు. మాట ఉపాధ్యక్షులు శ్రీధర్ కుప్పాల మాట్లాడుతూ తెలుగు వారు అందరూ కలిసిమెలిసి ఉండాలి. కార్య క్రమంలో స్ఫూర్తి అధ్య క్షులు రామ్ గూడవల్లి -స్ఫూర్తి సంస్థను ఎందుకు ఏర్పాటు చేశామని చేస్తున్న 'కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో శశికుమార్, శ్రీనివాస్ నాతే, చంద్రశేఖర్ కంచర్ల , సత్య కదలి ప్రసంగించారు. స్ఫూర్తి సంస్థను ముందుకు తీసుకెళ్లడానికి వక్తలుసలహాలు ఇచ్చారు. తానా సభలో కూడా తెలుగువారు మలిశెట్టి సుబ్బ రాయుడుని సన్మానించడం జరి గిందన్నారు. స్ఫూర్తి సంస్థ కేకు కట్ చేయించి మెమొంటుతో సత్కరించారు.

## బిఎల్ఓతో కలిసి ఓటర్ల జాబితాను పరిశీలించిన టిడిపి నాయకులు

ఖాజీపేట జులై 24, ప్రభాతవార్త



రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా పరిశీలనపై అధి కారులు దృష్టి సారించారు సోమవారం నాడు ఖాజీపేట మండలం రావులపల్లె పంచాయతీ లోని రావులపల్లె హరిజనవాడలో బూతు నెంబర్ 209 లో బిఎల్ వో తో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు దాసరి రవి ప్రసాద్ యాదవ్, టిడిపి మండల యువ నాయకులు తుట్టే రాము యాదవ్ రావులపల్లె హరిజన వాడ లోని ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితాను పరిశీలించారు

## రైతులకు సంబంధించి 2337.46 ఎకరాల భూ పంపిణీ

రామాపురం జులై 24, ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గంకు శనివారం జరిగిన అసైన్మెంట్ కమిటీ భూపంపిణీ కార్య క్రమంలో మండలంలోని నల్లగుట్టపల్లి, గువ్వలచెరువు, బండపల్లె, నీలకంఠరావు పేట, గ్రామాల మినహా మిగిలిన 9 గ్రామాలలో సంబంధించి 193 మంది రైతులుగాను 337.46 ఎకరాల భూమిని పేదలకు అసైన్మెంట్ కమిటీలో డి.కె.టి పట్టాలు భూ పంపిణీ మం జూరు చేసినట్లు తాసిల్దార్ అరవింద్ కిషోర్ అన్నారు. స్థానిక తహల్దార్ కార్యా లయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా నాలుగు గ్రామాలు మినహా మిగిలిన గోపగుడిపల్లి, సుద్దమల్ల, కల్పనాయుని చెరువు, సరస్వతిపల్లి, రాచపల్లి, హసనాపురం, చిట్లూరు, కుమ్మరపల్లి గ్రామాల కు సంబంధించి 193 మంది నిరుపేద కుటుంబాల రైతులకు సంబం ధించి 337.46 ఎకరాల ప్రభుత్వ భూమిని నిరుపేదలైన రైతులకు భూపంపిణీ చేసినట్లు ఆయన అన్నారు. మిగిలిన రైతులకు కూడ త్వరలో రెండో విడత అసైన్మెంట్ కమిటీలో భూపంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

## ఆత్మహత్య కేసులో భర్త అరెస్టు

రామాపురం జులై 24, ప్రభాతవార్త

మండలంలోని సుద్దమల్ల పంచాయతీ దూదేకులపల్లికు చెందిన షేక్ మస్తాన్ బి గత సంవత్సరం జూలై 25 న కుటుంబ కలహాల వల్ల ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే షేక్ మస్తాన్ బీ ఆమె భర్త షేక్ ఇమ్రాన్ లు వివాహం జరిగిన కొద్ది సంవత్సరాల క్రితం జీవనోపాధికై గల్ఫ్ దేశాలైన కువైట్ కి వెళ్లారు. అక్కడ ఇద్దరూ తమకు పిల్లలు పుట్టలేదని తరచుగా ఘర్షణ పడేవారని తెలిపారు ఇలా ప్రతిరోజు భర్త వేధింపులు తట్టుకోలేక షేక్ మస్తాన్ బి తన స్వగ్రామానికి చేరుకుంది. ఇంటికి వచ్చిన తర్వాత కూడా ఫోన్లో భర్త తరచూ వేధిస్తూ ఉండేవాడని భర్త వేధింపులు తట్టుకోలేక గత ఏడాది జులై 25న ఆత్మహత్యతో మృతి చెందిందని పోలీ సులు తెలిపారు. ఈ మేరకు మృతురాలు భర్త ఇమ్రాన్ ఈమధ్య లో కాలం లో స్వగ్రామానికి తిరిగి వచ్చినట్లు సమాచారం రావడంతో మృతురాలు కుటుం బీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం షేక్ ఇమ్రాన్ ను అరెస్టు చేసినట్లు రామాపురం పోలీసులు తెలిపారు.

## నేడు విద్యాసంస్థలు బంద్

పీలేరు, జూలై 24 ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా కేజీ నుంచి పీజీ వరకు విద్యార్తుల సమస్యలు ఎదుర్కొం టున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాల కారణంగా విద్యారంగం సంక్షోభంలో కూరుకుపోతున్నది. విద్యార్తుల సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా జూలై 25న విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చామన్నారు. ఈబందుకు ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల యాజమాన్యం సహకరించి జయప్రదం చేయాలని ఎస్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమతతేజ అన్నారు.

## హామీలు నెరవేర్చిన ఏకైక నేత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి



అట్లూరు, జూలై 24 ప్రభాతవార్త :

రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అని ఎమ్మెల్సీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని తంబళ్ళగొంది సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అనతి కాలంలోనే పూర్తిగా నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అని ఎమ్మెల్సీ గోవిందరెడ్డి అన్నారు. ప్రజలకు 11 రకాలైన ఉచిత సేవలు ప్రజలకు అందడానికి ఎంతగానో కృషి చేశారని ఆయన గుర్తు చేశారు.కార్యక్రమంలో మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్ రెడ్డి, అందూరి రామకృష్ణా రెడ్డి, రొండా మల్లిఖార్జున రెడ్డి, రొండా మాధవ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, సచివాలయ కన్వీనర్లు మల్లిఖార్జున రెడ్డి, తహసీల్దారు శ్రీవాణి, ఎంపీడీవో సుజాత, మండలంలోని సంబంధిత అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు 98 శాతం పూర్తి



పోరుమామిళ్ళ, జూలై 24 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు 98 శాతం పూర్తయ్యాయని ప్రభుత్వ సలహాదారు నాగార్జున రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కొర్రపాటిపల్లె సచివాలయం నందు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నూటికి 98 శాతం పూర్తి చేశారని, గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జన్మభూమి కమిటీలు పెట్టి కేవలం తెలుగుదేశం పార్టీ వారికే ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పెన్షన్లు ఇచ్చేవారని, ప్రస్తుతం ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. నూటికి 75శాతం కుటుంబాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు దరఖాస్తులు పెట్టుకోకుండా ఆఫీసుల చుట్టూ తిరగకుండా, లంచం ఇవ్వకుండా అర్హత కలిగిన ప్రతిఒక్కరికీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతిపక్షాలు జగనన్న ఏమి చేశారని అడుగుతున్నారని, ప్రస్తుతం మేము అడుగుతున్నాం జగనన్న ఏమి చేయలేదో చెప్పండని ఆయన అన్నారు. వచ్చే 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అయితే ఈ సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, సచివాలయ వ్యవస్థ, వాలంటీరు వ్యవస్థ ఉంటుందని, లేకపోతే ఏమీ ఉండవని, వైఎస్సార్ పార్టీ వచ్చే ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి ముత్యాల ప్రసాద్, వైసీపీ మండల ఉపాధ్యక్షులు సి.బాష, రాజశేఖర్, ఎంపీటీసి వెంకటేశ్వర్లు, సర్పంచ్ కాశీ లక్ష్మి, వైసీపీ కార్యకర్తలు, సిబ్బంది మరియు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై సమీక్ష



దువ్వూరు, జులై 24, ప్రభాతవార్త:

మండల పరిధిలో వి విధ గ్రామాల్లో జరుగుతు న్న పక్కా గృహాల నిర్మాణాలు, వివిధ అభివృద్ధి పనులపై సోమవారం త హసీల్దార్ కార్యాలయంలో సిబ్బందికి సమీక్ష నిర్వ హించారు. ఇందులో మం డల ప్రత్యేక అధికారి ఓబులేసునందన్, తహసీల్దార్ రమాకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయాల వారీగా పక్కా గృహాల నిర్మాణంలో పురోగతి ఉందా అని సమీక్షించారు. పంచాయతీల వారీగా గృహాల నిర్మాణం వేగవంతం చేయాలని హౌసింగ్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. ప్రతి వారంలో లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఇళ్లు కట్టుకునేలా చూడాలన్నారు. వెంటనే వాటిని కంప్యూటర్ ద్వారా ఆన్‌లైన్ చేస్తే బిల్లులు వస్తాయని తెలిపారు. కడ్డీలు, సిమెంటు ఎప్పటికప్పుడు ఇవ్వాలని హెచ్చరించారు. మండలంలో ఇంకా పెండింగ్‌లో ఉన్న గ్రామ సచివాలయ భవనాలు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, ఏఈలు సుబ్రమణ్యం, శివప్రసాద్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అడిషనల్ డిఎంహెచ్‌ఓ ఆకస్మిక తనిఖీ

నందలూరు, జులై 24 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా అడిషనల్ డిఎంహెచ్‌ఓ డాక్టర్ శైలజ ఆకస్మిక తనిఖీలు నందలూరు మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆడపూరు సబ్‌సెంటర్‌లోని ఎన్‌సిడి, సిడి సర్వేలో భాగంగా లెప్రొసి సర్వే ఎలా జరుగుతుందో ఇంటింటికి తిరిగి అడిగి తెలుసుకున్నారు. తరువాత ఎర్రచెరువుపల్లిలో టిబి పేషంట్ ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్‌ని తనిఖీ చేసి అక్కడ జరుగుతున్న వైద్య పరీక్షలు సకాలంలో జరుగుతున్నాయా అని వైద్యసిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ సృజన, టిబి సూపర్‌వైజర్ జయప్రకాష్, డిపిఎంఒ సురేష్, లక్ష్మయ్య, రజని, ఎఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## ఆసైన్మెంట్ భూముల పంపిణిలో పారదర్శకత పాటించండి : ఎమ్మెల్యే

ఒంటిమిట్టజులై24ప్రబాతవార్త:



ఆసైన్మె ంట్ కమిటినందు అర్హులైన వారికి భూములపంపిణి కి సంబందించి పారదర్శకపద్దతిలో ఇవ్వాలని ఒంటిమిట మండల తహసిల్దార్‌కు రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జునరెడ్డి తెలిపారు. సోమవారం స్దానిక తహసిల్దార్ కార్యలయంకు విచ్చేసి పలు సూచనలు ఇచ్చారు.మండలంలోని కొన్ని పంచాయితీల్లో భూములు సభ్‌డివిజన్ కాలేదని వాటిని విఆర్‌ఓ ఆర్‌ఐసర్వేయర్ సమక్షంలో వాటిని సభ్‌డివిజన్ ఆయ్యేలా చూసి ప్రతి పేదవారికి భూమి అందేలా చూడాలన్నదై ప్రభుత్వ లక్ష్యమని దీనిపై ఆదికారులు నిబద్దతతోపని చేసి ఈ ఆసైన్మెంట్ కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మాదవిలత, రాష్ట్ర డైరక్టర్‌లు వేణుగోపాల్‌రెడ్డి,ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి,సిఐ పురుషోత్తంరాజు, యస్‌ఐ మదుసూదన్‌రావు, మండల ఆదికారులు, పాల్గోన్నరు.

## అధికారుల నిర్లక్ష్యంతోనే రోడ్డు ప్రమాదాలు

రాజంపేటలో ట్రామా కేర్ సెంటర్ ఉన్నా ప్రయోజనం శూన్యం

రాజంపేట అర్బన్, జులై 24 ప్రభాతవార్త



జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగేందుకు అధికారుల నిర్లక్ష్యం, అజమాయిషీ లేక పోవడమేనని జనసేన నేతలు పేర్కొన్నారు. చిన్నఓరంపాడు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ వైఫల్యం, మెరుగైన వైద్యసేవలు లభించకపోవడం వల్ల కూడా మృతుల సంఖ్య పెరిగేందుకు కారణమన్నారు. రాజంపేటలో ట్రామాకేర్ సెంటర్‌ను పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయాలని జనసేన నేతలు సోమవారం స్పందనలో జాయింట్ కలెక్టర్ పర్మాన్ అహ్మద్‌ఖాన్, డిఎంహెచ్‌ఓలను కలిసి వినతిపత్రం అందజేశారు. మద్యం మత్తులో లారీని డ్రైవర్ అతివేగంగా నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందన్నారు. కనీసం జాతీయ రహదారిపై హైవేపెట్రోలింగ్ నామమాత్రమమైందని మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న కనీసం తనిఖీ చేసే పరిస్థితి లేదని ఫిర్యాదు చేశారు. ప్రభుత్వాసుపత్రిలో నామమాత్రపు చికిత్స జరుగుతుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ట్రామాకేర్ సెంటర్ రాజంపేటలో ఏర్పాటు చేసినా సరిగా వినియోగించుకోలేని పరిస్థితి అని పేర్కొన్నారు. అధికారులను కలిసి వారిలో బాలసాయి క్రిష్ణ, ఓబులేశు, షేక్ సలీం, రామాశ్రీనివాసులు, రాణి, రూప పాల్గొన్నారు.

## గంధపు పీరు వద్ద చిన్నపిల్లలకు ఆటీలు

చిన్నమండెం, జులై 24ప్రభాతవార్త:



మొహరం ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని పీర్ల మకాన్‌లో హిందుముస్లింలు అత్యంత భక్తితో మొక్కుకొనే గంధపు పీరు వద్ద సోమవారం చిన్నపిల్లలకు ఆటీలు కట్టే కార్యక్రమాన్ని మకాన్ సభ్యుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా చిన్నపిల్లలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా మకాన్ కమిటీ సభ్యులు, పీరుకు సదివింపులు చేసి ఆటీలు కట్టారు. ఈ విధంగా చేయడం ఇక్కడ అనవాయితీగా వస్తోంది. చిన్నపిల్లలకు వారి తల్లిదండ్రులు బ్యాండు వాయిద్యాలతో వచ్చి ఈ కార్యక్రమాన్ని చేశారు.

## మెరుగైన వైద్య సేవల కోసం ట్రామాకేర్ ఏర్పాటు చేయాలి



సుండుపల్లి, జులై 24ప్రభాతవార్త:

రాజంపేటలో మెరుగైన వైద్య సేవలు, ట్రామాకేర్ కోసం రాజంపేట జనసేన పార్టీ నాయకులు రెడ్డిరాణి ఆధ్వర్యంలో జనసేన నాయకులతో కలిసి రాయచోటిలో అన్నమయ్య జిల్లా కలెక్టర్, డిఎంహెచ్‌వో, డిఎంహెచ్ఎస్‌లకు సోమవారం వినతిపత్రం అందజేసినట్లు జనసేన నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి నుండి కడప వెళ్లే ఆర్టీసి బస్సు శనివారం సాయంకాలం 5 గంటల సమయంలో చిన్నఓరంపాడు దగ్గర మద్యం మత్తులో తప్పుదారిలో ఓవర్టేక్ చేస్తూ ఎదురుగా వస్తున్న ఆర్టీసి బస్సును ఢీకొన్న లారీ ఘోర ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే చనిపోగా ఇద్దరు ఆసుపత్రికి తరలిస్తుండగా చనిపోయారు. 14 మందికి తీవ్ర గాయాలు, 26 మందికి స్వల్పంగా గాయాలు అయ్యాయని తెలిసింది. ఈ సంఘటపై స్పందిస్తూ 10 లక్షల రూపాయలు చనిపోయినవారికి, 2 లక్షల రూపాయలు తీవ్ర గాయాలైన వారికి, 50 వేల రూపాయలు స్వల్ప గాయాలైన వారికి రాష్ట్ర ప్రభుత్వంఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. తీవ్రమైన గాయాలైన వారికి 5 లక్షలు, స్వల్పమైన వారికి లక్ష రూపాయలు, అలాగే ప్రాణాలు కోలో ్పయిన వారికి కుటుంబంలో ఒకరికి అర ్హతను బేస్ చేసుకు ని ప్రభుత్వంలో ఉపాధిని కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జగిలి ఓబులేసు, శ్రీనివాసులు, రామ

## స్పందన ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు పరిష్కారం చేయాలి

- అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి



లక్కిరెడ్డిపల్లె, జులై 24, ప్రభాతవార్త:

రైతులు, ప్రజలు వారి వారి సమస్యలపై స్పందనలో ఫిర్యాదు చేసుకున్న అర్జీలకు సత్వరమే పరిష్కారం చూపాలని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, తహసీల్దార్ ఉదయశంకర్ రాజుకు సూచించారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రైతుల భూ సమస్యలపై స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు భూ సమస్యలపై చాలా కాలం నఉంచి కార్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉన్నారని వారి సమస్యకు స్థానిక వీఆర్వోలతో చర్చించి ఎప్పటికప్పుడు పరిష్కారం చూపే విధంగా చూడాలన్నారు.కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, సంజీవరెడ్డి, సర్పంచ్ వెంకట నారాయణరెడ్డి, సిద్దక నాగిరెడ్డి, ఎంపీటీసీలు లక్ష్మీనారాయణ, జగన్‌మోహన్‌రెడ్డి, వైసీపీ నాయకులు చిన్నప్ప, వెంకటరామిరెడ్డి, మాజీ సర్పంచ్ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అసైన్‌మెంట్ భూముల పంపిణీలో పారదర్శకత పాటించండి

ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

నందలూరు, జులై 24 ప్రభాతవార్త



నందలూరు మండలం రెవెన్యూ కార్యాలయంలో రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జునరెడ్డి అసైన్‌మెంట్ కమిటీలో అర్హులైనవారికి భూములు పంపిణీ కి సంబంధించి పారదర్శక పద్ధతిలో ఇవ్వాలని తహశిల్దారు సత్యానందుకు సూచనలు జారీ చేశారు. మండలంలోని కొన్ని పంచాయతీల్లో భూములు సబ్ డివిజన్ కాలేదని వాటిపై దృష్టి సారించి విఆర్ఓ, ఆర్ఐ, సర్వేయర్‌ల సమక్షంలో వాటిని సబ్‌డివిజన్ అయ్యేలా చూసి ప్రతి పేదవారికి భూమి అందేలా చూడాల న్నదే ప్రభుత్వ లక్ష్యమని దీనిపై అధికారులు నిబద్ధతతో పనిచేసే ఈ అసైన్‌మెంట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఇప్పటికే చాలా ఆలస్యంగా చేశారని అన్ని మండలాల్లో పూర్తి చేశారని అన్నారు. దీనికి ఏ పంచాయతి పరిధిలో ఆ సచివాలయం సర్వేయర్‌ను ఉపయోగించుకొని మండల సర్వేయర్ ఆధ్వర్యంలో పనులను పూర్తి చేయాలని అన్నారు. అలాగే అనుభవంలో ఉన్న భూమిని ఆన్‌లైన్‌లోకి ఎక్కించడం కూడా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి, డిప్యూటి తహశిల్దారు మోహన్‌కృష్ణ, ఆర్ఐ సుశీల్‌కుమార్, సర్వేయర్ ఓబయ్య, రెవెన్యూ సిబ్బంది, మండల కోఆప్షన్ సభ్యులు కలీం, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు ఫిర్యాదు - డిఎల్‌పిఒ పరిశీలన



పుల్లంపేట, జులై 24 ప్రభాతవార్త

పుల్లంపేట మండల కేంద్రంలో ఒకే వ్యక్తి 2 ఫిర్యాదులపై గ్రీవెన్‌సెల్‌లో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో వెనువెంటనే ఓ సమస్యపై రాజంపేట డిఎల్‌పిఒ సోమవారం సాయంత్రం పుల్లంపేట మండల కేంద్రం చేరుకుని ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. వివరాల్లోకి పుల్లంపేట వీధుల్లో ఇళ్ల నుంచి మురుకినీటిని మెయిన్‌రోడ్డులోకి వదులుతున్నారని, దాంతో విషజ్వరాలు వస్తున్నాయంటూ మారె రవికుమార్ సోమవారం గ్రీవెన్‌సెల్ కార్యక్రమంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అంతేగాకుండా స్కూల్‌కు సమీపంలోను, నేషనల్ హైవే పక్కన, విద్యుత్తు మెయిన్‌లైన్ కింద భాగంలో హోల్‌సేల్ టపాకాయల దుకాణంపై కూడా రవికుమార్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది. గతంలో తహశిల్దారకు ఫిర్యాదు చేశామని కూడా రవికుమార్ అందులో వివరించారు. ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని రవికుమార్ ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. మొత్తం మీద రవికుమార్ ఫిర్యాదుపై స్పందించిన కలెక్టర్ సాయంత్రానికి అంతా మురుగు నీరు రోడ్డుపైకి వచ్చే ప్రాంతాలను పరిశీలించాలని డిఎల్‌పిఒను ఆదేశించడంతో డిఎల్‌పిఒ తన సిబ్బందితో ఆ ప్రాంతాన్ని పరిశీలించి కొంత సమయం ఇచ్చి తర్వాత అప్పటికి మురుగునీరు వదులుతుంటే పైపులైను పూడ్చివేయాల్సిందిగా ఆదేశాలు ఇచ్చి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పుల ంపేట ఇఒపిఆర్‌డి, పుల్లంపేట సచివాలయ కార్యదర్శి పెంచలయ్య, ఫిర్యాదుదారుడు రవికుమార్, ఇంకా గృహ యజమానులు తదితరులు ఉన్నారు.

## టిడిపి నేత చలపాటి చంద్రపై వైకాపా మూకదాడి దారుణం

ఏకపక్షంగా పోలీసులు వత్తాసు

టిడిపి సీనియర్ వెంకటనరసయ్య ధ్వజం




రాజంపేట అర్బన్, జులై 24 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు, అధికార ప్రతినిది చలపాటి చంద్రపై వైకాపా మూక దాడిచేయడం దారుణమని రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక జగన్‌మోహన్‌రాజు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టపగలే మాధవరంలో చంద్రపై దాడి చేశారని, అప్పుడు కూడా పోలీసులు నిందితులపై చర్యలు తీసుకోలేదన్నారు. ఈ కేసులో డిఎస్‌పికి ఫిర్యాదు చేశారనే అక్కసుతో మరలా చంద్ర బంధువులు, కుటుంబ సభ్యులపై వైకాపా మూక దాడి చేయడం అమానుషమన్నారు. ఒక కేసులో నిందితులపై చర్యలు తీసుకోకముందే ఫిర్యాదు చేశారని నెపంతో మరలా ఆదివారం రాత్రి బాధితుని బంధువులపై కూడా వైకాపా నేతలు దాడులకు దిగగడం పట్ల ఖండించారు. పోలీసులు అధికారపార్టీకి వత్తాసు పలుకుతూ ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారన్నారు. పట్టపగలే అధికారపార్టీ మూక దాడులు చేస్తుంటే పోలీసులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షలో ఉండేవారు విమర్శలు చేస్తే ఓర్చుకోలేకపోవడం, అధికారపార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే తట్టుకోలేక దాడులకు దిగడం సిగ్గుచేటు అన్నారు. ఇకనైనా పోలీసు అధికారులు పక్షపాత దోరణిని విడనాడి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణ టిడిపి నేత బండారు బాలయ్య, ఒంటిమిట్ట తెలుగు యువ నేత హరినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటన నేరస్థులను వెంటనే కఠినంగా శిక్షించాలి




లక్కిరెడ్డిపల్లె, జులై 24, ప్రభాతవార్త:

దేశవ్యాప్తంగా సంచలనం రేపిన మణిపూర్ ఘటనను నిరసిస్తూ సోమవారం మహిళా సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లె జూనియర్ కళాశాల ఆవరణలో దోషులను కఠినంగా శిక్షించాలని మానవహారం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ మణిపూర్‌లో 3 నెలలుగా దాచిపెట్టిన హింస ఒక్కసారిగా బట్టబయలైంది. మే 3వ తేదీ అక్కడ అల్లర్లను మొదలు పెడితే దానిని మూడు నెలల పాటు ప్రపంచానికి తెలియకుండా దాటంలో మోదీ నాయకత్వం చాలా సఫలీకృతం అయ్యిందన్నారు. అల్లర్లు సృష్టించింది బీజేపీ వారే అని అల్లర్లు చేసి ఆ విషయాలను బయటకు రాకుండా ప్రభుఉత్వం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దాచి పెట్టిందన్నారు. వివిధ జాతులు, తరగతి ప్రజల మధ్య పెరుగుతున్న విబేధాలు, ఘర్షణల కారణంగా మణిపూర్ తీవ్రమైన సంక్షోభంలోకి నెట్టడం జరిగిందన్నారు. ఈ దుష్పరిణామం మణిపూర్ లేదా ఈశాన్య ప్రాంతానికి మాత్రమే పరిమితం కాదని యావత్ దేశంపై ప్రభావాన్ని కలిగిస్తుందని వారన్నారు. మణిపూర్ మారణకాండను, భరతమాతలపై జరిగిన పైశాచిక అత్యాచార దాడులను తీవ్రంగా ఖండిద్దామన్నారు. ఉన్మా, రాజకీయాలను వాటి సైద్ధాంతిక భావజాలాన్ని తిప్పికొడతామని వారు ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా నాయకురాలు మర్రి సుమిత్ర, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేష్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్తు తీగలు తగిలి ఇరువురికి తీవ్ర గాయాలు

ఓబులవారిపల్లె, జులై 24, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలం చిన్నఓరంపాడు పంట పొలాల్లో సోమవారం జరిగిన విద్యుత్తు తీగల ప్రమాదంలో విష్ణు అనే వ్యక్తి తీవ్రగాయాలపాలైె ఆయన తమ్ముడు స్వల్ప గాయాలతో ప్రాణాపాయం లేకుండా బయటపడ్డాడు. ట్రాక్టర్ నాలుగు చక్రాలు పూర్తిగా విద్యుదాఘాతానికి గురై ఆహుతి అయింది. కొన ఊపిరితో 50% కాలిన అతన్ని తన తండ్రి తమ్మిరెడ్డిపల్లి శ్రీనివాసులు సంఘటనా స్థలానికి చేరుకొని బోరున విలపించి అంబులెన్స్ ద్వారా రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి పూర్తి వివరాలు తెలుసుకొని చర్యలు తీసుకుంటామని శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

## కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అమ్మవారిశాల కమిటీ సభ్యులు



బద్వేలు అర్బన్, జూలై 24 ప్రభాతవార్త :

ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజ, గౌరవ అధ్యక్షులు రాచపూడి వెంకట సాయికృష్ణ, వైస్ ప్రెసిడెంట్ మునగా చలమయ్య, జాయింట్ సెక్రటరి సగళా సురేష్ బాబు సోమవారం కడప జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ విజయరామరాజు, డిప్యూటీ కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందజేసి శాలువా, పూలమాలలతో అమ్మవారి సన్నిధిలో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. శ్రీ కన్యకా పరమేశ్వరీ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ అనుమతులతో చేపట్టడం జరిగిందని, ఇందుకు సహకరించిన కలెక్టర్, ఆర్డీవోలకు వారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ హాజరుకాలేక పోవడంతో సోమవారం కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని వారు తెలియజేశారు.



## రైతులకు చక్కటి సలహాలు, సూచనలు ఇవ్వండి : పంజం



రైల్వేకోడూరు రూరల్, జులై 24 ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజకవర్గంలో రైతులకు చక్కటి సూచనలు, సలహాలను అందజేయాలని అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో నూతనంగా నిర్మించిన రైతుభరోసా కేంద్రంలో అగ్రి ల్యాబ్‌ను పంజం సుకుమార్‌రెడ్డి పరిశీలించారు. ముఖ్యంగా రైతులకు అందుబాటులో ఉండేవిధంగా వ్యవసాయ రైతులకు సూచనలు, సలహాలను అందజేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయ రైతుల పట్ల ఆర్‌బికెలను ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో రైతేరాజుగా చేయాలనే ఉద్ధేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు డాక్టర్ కవిత, వ్యవసాయాధికారి సుధాకర్, ఆర్‌బికె సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం

బద్వేలు అర్బన్, జూలై 24 ప్రభాతవార్త :



పట్టణంలోని ఆనంద నిలయం అనాధాశ్రమంలోని అనాధ వృద్ధులకు సోమవారం సురేంద్ర నగర్ వార్డు అడ్మిన్ సెక్రటరీ ఆవుల శ్రీనివాసులు, నాగజ్యోతి వారి తాతగారైన కీ॥శే॥ సుబ్బరాయుడు మూడవ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క కుటుంబంలోను మరణం తరువాత కూడా పెద్దలను గౌరవించడం కోసం వారి జ్ఞాపకార్థం గాని, పుట్టిన రోజు గాని నిర్వహించి పెద్దలను స్మరించుకోవడం మన సంస్కృతిలో ఒక భాగం అన్నారు. ఆనంద నిలయం అనాధాశ్రమంలోని వృద్ధులను పేరుపేరునా పరామర్శించి వారిని వ్యక్తిగతంగా వివరాలు అడిగి తెలుసుకొని, ప్రేమతో వారిని పలకరించి ఆప్యాయత, అనురాగాలు పంచిపెట్టి వారికి మంచి విందు భోజనంతో పాటు పండ్లు, ఫలహాలు పంచిపెట్టారు. మనం ప్రతి రోజూ అనుకోకుండా ఎంతో వృధా ఖర్చు చేస్తుంటామని, అందులో కొద్ది మేరకు వృద్ధాశ్రమాలను ఆశ్రయించిన అనాధ వృద్ధులకు ప్రతిఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందజేసి వారిని ఆదుకోవడం ద్వారా వారిలో అనాధ అనే భావన తొలగిపోయి సంతోషంగా ఉంటారన్నారు. అనాధ వృద్ధులకు చేయూతనివ్వడం ద్వారా మనకు సంతృప్తి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, సంఘ సేవకులు పిడతల రవి కుమార్, చెంచమ్మ, ఈశ్వరమ్మ, సుబ్బలక్ష్మి, కృష్ణతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఓటరు సమగ్ర సర్వే పారదర్శకంగా జరగాలి

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి గోపాలకృష్ణ

కలికిరి, జులై 24, ప్రభాతవార్త:



మండలంలోని పంచాయతీలలో జరుగుతున్న ఓటరు సమగ్ర సర్వే కార్యక్రమం బీఎల్ఓలు, అధికారులు పారదర్శకంగా నిర్వహించాలని పీలేరు నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి గోపాలకృష్ణ అధికారులను ఆదేశించారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఓటరు సమగ్ర సర్వే కార్యక్రమంపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ ఓటరు సమగ్ర సర్వేలో వాలంటీర్లు పాల్గొనకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. అదే విధంగా ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించాలన్నారు. చనిపోయిన ఓటర్లను తొలగించడం, అదే విధంగా అర్హులైన వారిని కొత్తగా ఓటరు నమోదు చేయించాలన్నారు. ఓటరు లిస్టులో డబుల్ ఎంట్రీలున్న వివాహాలు జరిగి బయట ప్రాంతాలకు వెళ్లిన వారిని గుర్తించి వాటిని తొలగించాలన్నారు. ఓటరు సమగ్ర సర్వేలో ఎలాంటి అవకతవకలు జరగకుండా నిశిషితంగా పరిశీలించి కొత్త ఓటర్ల లిస్టు నమోదుకు అధికారులు ప్రభుత్వానికి సహకరించాలన్నారు.కార్యక్రమంలో తహసీల్దార్ భాగ్యలత, డిటి సయ్యద్ అహ్మద్, ఆర్ఐ చాణక్య, వీఆర్ఓలు, బీఎల్ఓలు పాల్గొన్నారు.